


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
గురువారం మే16 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత
ఋతువువైశాఖ మాసం - శుక్ల పక్షంతిథి:అష్టమి ఉ7.20
వరకుతదుపరి నవమివారం:గురువారం(బృహస్పతివాసరే )
నక్షత్రం:మఖ రా7.10 వరకుయోగం:ధృవం ఉ9.41
వరకుకరణం:బవ ఉ7.20 వరకుతదుపరి బాలువ రా8.14
వరకువర్జ్యం:ఉ6.03 - 7.48 మరల తె3.59 - 5.44
దుర్ముహూర్తము:ఉ9.47 - 10.39మరల మ2.55 -
3.46అమృతకాలం:సా4.32 - 6.17
రాహుకాలం:మ12.00 - 1.30
యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 218 వైఎస్ఆర్/కడప గురువారం 16 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 218 YSR/KADAPA Thursday, 16 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# ఆ రోజు ముస్లిం స్నేహితులే అన్నం పెట్టేవారు:

### మోదీ



వారణాసి: మే 15 తరణం విలేఖరి తన వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమేనని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. తన వ్యాఖ్యలను ముస్లిం సమాజం గురించి అంటూ వక్రీకరించి జరిపిన దుష్ప్రచారంపై ఆశ్చర్యపోయానన్నారు.చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండగను కూడా నిర్వహించేవారమని 'న్యూస్ 18'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు.''నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను. సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను. నా మాటలపై జరిగిన దుష్ప్రచారం చూసి షాక్ అయ్యాను. ఎక్కువమంది పిల్లలు గురించి మాట్లాడినప్పుడు అది ముస్లింల గురించి అని ఎవరు చెప్పారు..? పేద కుటుంబాల్లోనూ ఇదే పరిస్థితి. కొన్ని కుటుంబాల్లో వారి సామాజిక పరిస్థితితో సంబంధం లేకుండా అధిక సంతానం ఉంది. అది ఏ వర్గం అని నేను ప్రస్తావించలేదు. చూసుకోగలిగినంతమంది సంతానాన్నే కనాలి కానీ..వారిని ప్రభుత్వం చూసుకునే పరిస్థితి ఉండకూడదని మాత్రమే చెప్పాను'' అంటూ మోదీ(%వీశీఎఱ%) స్పష్టత ఇచ్చారు.కోర్టులో ఎన్నికల ఫలితాలు తెల్చుకునేవారు..మాకు హితబోధలా: వెస్టర్న్ మీడియాపై జైశంకర్ ఫైర్2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు మోదీ( .. ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. తన ప్రత్యర్థులు ముస్లిం వర్గంలో తన ప్రతిష్ఠను దెబ్బతీశారని దుయ్యబట్టారు. ''చిన్నప్పుడు మా ఇంటి చుట్టుపక్కల ఎన్నో ముస్లిం కుటుంబాలు ఉండేవి. మా ఇంట్లో కూడా మిగతా పండగలతో పాటు ఈద్ కూడా నిర్వహించేవాళ్లం. ఈద్ రోజున మా ఇంట్లో వంట చేసుకునేవాళ్లం కాదు. ఆ వర్గానికి చెందిన కుటుంబాలే మాకు ఆహారం తెచ్చిఇచ్చేవి. అలాగే మొహర్రంలోనూ భాగమయ్యేవాళ్లం. అలాంటి ప్రపంచంలో నేను పెరిగాను. నా స్నేహితుల్లో చాలా మంది ముస్లింలు ఉన్నారు'' అని వెల్లడించారు. అలాగే ఈ ఎన్నికల్లో ఆ వర్గం నుంచి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించగా..ఈ దేశ ప్రజలు తనకు ఓటు వేస్తారని సమాధానం ఇచ్చారు. హిందూ-ముస్లిం అంటూ తేడా చూపడం ప్రారంభించిన రోజు.. ప్రజాజీవితంలో ఉండే అర్హత తనకు ఉండదన్నారు. అలాంటి తేడా ఎన్నటికీ చూపనంటూ ప్రతిజ్ఞ చేశారు.కొద్దిరోజుల క్రితం రాజస్థాన్‌లో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ''ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు. మీ ఆస్తులను జప్తు చేసే అధికారం ప్రభుత్వాలకు ఉందా? అర్బన్ నక్సలిజం మనస్తత్వం ఉన్న ఆ పార్టీ నాయకులు మహిళల మంగళ సూత్రాలను కూడా వదలరు. మీ కష్టార్జితం చొరబాటుదారుల పాలవడం మీకు సమ్మతమేనా?'' అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.

# వైకాపా నేతలను ఓటమి భయం నరరూప రాక్షసులుగా మార్చింది:

### నారా లోకేశ్



అమరావతి:మే 15 తరణం విలేఖరి )ఓటమి భయం వైకాపా నేతలను నరరూప రాక్షసులుగా మార్చేసిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. తెదేపాకు ఓటు వేశారనే అనుమానంతో పెళ్లకూరుమిట్టకు చెందిన గర్భిణిపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నచ్చినట్లు ఓటు వేసే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన వైకాపా పతనం ఖాయమన్నారు. గర్భిణికి మెరుగైన వైద్యం అందించి నిందితులను అరెస్టు చేయాలని లోకేశ్ డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా పెళ్లకూరుమిట్టకు చెందిన గర్భిణి అరుణ తెదేపాకు ఓటేశారన్న అక్కసుతో వైకాపా నేత, ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వర్గీయులు ఆమెపై దాడికి తెగించారు. అరుణ మంగళవారం ఇంటి వద్ద ఉండగా ఇదే ప్రాంతానికి చెందిన కామిరెడ్డి అనుచరులు ఆమె పొట్టపై కాళ్లతో తన్ని దాడి చేశారు. 'మా పెద్దాయనకు ఎదురుతిరిగి ఎక్కడినుంచో వచ్చి తెదేపాకు ఓటేస్తావా?' అంటూ దూషించారు. అస్వస్థతకు గురైన ఆమెను కుటుంబసభ్యులు శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి పంపారు. వైఎస్ఆర్ జిల్లాలో ఉంటున్న ఆమె ఓటేయడానికి పుట్టింటికి వచ్చారు. దాడిపై ఫిర్యాదు తీసుకున్న పోలీసులు సాయంత్రం వరకు కేసు నమోదు చేయలేదు.

# చాబహార్ పోర్టు డీల్‌ను సంకుచిత దృష్టితో చూడకూడదు:

### అమెరికా ఆంక్షలపై భారత్



ఇంటర్నెట్‌డెస్క్: మే 15 తరణం విలేఖరిచాబహార్ పోర్టు ఒప్పందాన్ని సంకుచిత దృష్టితో చూడకూడదని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హితవు పలికారు. ఇరాన్‌తో వాణిజ్య ఒప్పందాలు చేసుకొనే దేశాలపై ఆంక్షల ముప్పు పొంచి ఉంటుందని నిన్న అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ చేసిన వ్యాఖ్యలపై నేడు ఆయన స్పందంచారు.తాను రాసిన 'వై భారత్ మ్యాటర్స్' పుస్తకం బంగ్లా వెర్షన్ విడుదల సందర్భంగా విలేకర్లు ఆయన్ను అమెరికా వ్యాఖ్యలపై ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ..''వాషింగ్టన్ గతంలో ఇలా చేయలేదు. చాబహార్ విషయంలో అమెరికా వైఖరే చూడండి. ఆ పోర్టును విస్తృత కోణంలో చూస్తే సరైనదే అని వెల్లడించింది. చాలా కాలం నుంచి పోర్టుపై పనిచేస్తున్నాం. కానీ, ఎప్పుడూ సుదీర్ఘకాలం ఒప్పందం చేసుకోలేదు. దీనికి ఇరాన్ వైపు సమస్యలు, జాయింట్ వెంచెర్ భాగస్వామి మార్పులు, నిబంధనలు ఇలా చాల సమస్యలున్నాయి. వాస్తవానికి దీర్ఘకాలిక ఒప్పందంతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. చివరికి ఎట్టకేలకు సమస్యలు పరిష్కరించుకొని డీల్‌పై సంతకాలు చేశాం. ఇది లేకపోతే రేవు నిర్వహణ కష్టమైపోతుంది. అంతిమంగా చాబహార్ వల్ల ఈ ప్రాంతం మొత్తానికి ప్రయోజనం లభిస్తుంది'' అని జైశంకర్ వెల్లడించారు. నిన్న అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఒప్పందం అంశాన్ని ప్రస్తావించారు. ''చాబహార్ ఓడరేవు నిర్వహణ కోసం భారత్, ఇరాన్ ఒప్పందం చేసుకున్నాయని మాకు తెలిసింది. టెహ్రాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, దేశ విదేశాంగ విధాన లక్ష్యాలపై న్యూదిల్లీ సొంతంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. అయితే ఇక్కడో విషయం గుర్తుంచుకోవాలి. ఇరాన్‌పై అమెరికా కొన్ని ఆంక్షలు విధించింది. వాటి అమలు కొనసాగుతూనే ఉంటుంది. ఏ సంస్థ అయినా, దేశమైనా టెహ్రాన్‌తో వ్యాపార లావాదేవీలు జరిపితే.. వారు కూడా వాటి పరిధిలోకి వస్తారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ విషయాన్ని మేం ఇప్పటికే చాలా సార్లు స్పష్టం చేశాం'' అని వ్యాఖ్యానించారు.చాబహార్ ఇండియా-ఇరాన్ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టు. అఫ్గానిస్థాన్, మధ్య ఆసియా ప్రాంతాలకు భారత్‌తో అనుసంధానించేందుకు ఇది ముఖ్య మార్గం. ఈ పోర్టు అభివృద్ధి, నిర్వహణలో భారత్‌దే కీలక పాత్ర. ఇప్పటికే న్యూదిల్లీ ఈ ప్రాజెక్టులో భారీగా పెట్టుబడులు పెట్టింది.

# రాష్ట్ర అసెంబ్లీ స్థానాల్లో మొట్ట మొదటి స్థానం దర్శి చివరి స్థానం తిరుపతి



అమరావతిమే 15 (తరణం విలేకరి)అత్యధిక పోలింగ్ నమోదైన నియోజకవర్గం దర్శి నియోజకవర్గంలో అత్యధికంగా 90.91 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. 'తిరుపతి నియోజకవర్గంలో అత్యల్పంగా 63.32 శాతం నమోదైంది. 3500 కేంద్రాల్లో అర్ధరాత్రి వరకు పోలింగ్ జరిగింది. కొన్నిచోట్ల అర్ధరాత్రి 2 వరకు పోలింగ్ కొనసాగింది. పార్లమెంట్ 3,33,40,560 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు' అని తెలిపారు.

# కోర్టులో ఎన్నికల ఫలితాలు తెల్చుకునేవారు..మాకు హితబోధలా:

### వెస్టర్న్ మీడియాపై జైశంకర్ ఫైర్



కోల్‌కతా:మే 15 తరణం విలేఖరి భారత ఎన్నికలపై దుష్ప్రచారం చేస్తున్న పాశ్చాత్య మీడియా తీరును విదేశాంగ మంత్రి జైశంకర్ కడిగిపారేశారు. ఎన్నికల ఫలితాలను తేల్చుకోవడానికి కోర్టుకు వెళ్లేవారు భారత్‌కు హితబోధ చేస్తున్నారంటూ చురకలంటించారు.దాదాపు రెండు శతాబ్దాల పాటు ప్రపంచంపై బలవంతంగా తమ విధానాలను రుద్దిన దేశాలు ఇంకా ఆ మనస్తత్వాన్ని వదులుకోలేకపోతున్నాయని ధ్వజమెత్తారు. ''వై భారత్ మ్యాటర్స్'' పేరిట ఆయన రాసిన పుస్తకానికి బంగ్లా ఎడిషన్‌ను విడుదల చేస్తూ మంగళవారం కోల్‌కతాలో ఈ వ్యాఖ్యలు చేశారు.ఆయా దేశాలను ఒక నిర్దిష్ట వర్గం పాలించాలని పాశ్చాత్య మీడియా ఆశిస్తుంటుందని జైశంకర్ (%జూ ఙఱంష్ట్రఅఙుతీ%) అన్నారు. భారత్‌లో అది జరగకపోయే సరికి అసహనానికి లోనవుతున్నారని ఎండగట్టారు. వారు అనుకున్న విధంగానే భారత్ ఉండాలని ఆశిస్తున్నారన్నారు. లేకపోతే దుష్ప్రచారం మొదలుపెడతారని విరుచుకుపడ్డారు. ప్రతిష్ఠను దిగజార్చేందుకు యత్నిస్తారన్నారు. ఇదంతా ఒక 'మైండ్ గేమ్' అని కొట్టిపారేశారు.రఫాలో భారత మాజీ సైన్యాధికారి మృతిమండుటెండల్లో భారత్‌లో ఎన్నికలు నిర్వహిస్తున్నారంటూ విదేశీ పత్రిక ఒకటి విమర్శలు చేస్తూ ఇటీవల ఓ కథనం ప్రచురించింది. అంతకుముందు భారత్‌లో ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛాయుతంగా సాగుతాయని ఆశిస్తున్నామని మరికొన్ని మీడియా సంస్థలు అనవసరంగా జోక్యం చేసుకున్నాయి. ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ అరెస్టు, కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలపై ఆంక్షల వంటి అంశాలను ప్రస్తావిస్తూ మరికొన్ని పత్రికలు విమర్శనాత్మక వ్యాసాలను ప్రచురించాయి. ఈ నేపథ్యంలోనే జైశంకర్ తాజాగా వాటికి దీటైన సమాధానమిచ్చారు.

# ఆమెపై కుట్ర చేస్తున్నారు.. సంజయ్‌సింగ్‌ది నటన:

### స్వాతీమాలీవాల్ మాజీ భర్త ఆరోపణలు



దిల్లీ: మే 14. (తరణం బ్యూరో)ఆప్ నాయకురాలు, రాజ్యసభ ఎంపీ స్వాతీమాలీవాల్ ప్రాణాలకు ప్రమాదం ఉందని, ఆమెకు ఏమైనా జరగొచ్చని ఆమె మాజీ భర్త నవీన్ జైహింద్ ఆందోళన వ్యక్తం చేశారు.దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ ఆమెపై దాడి చేయడం నిజమేనని ఆప్ వెల్లడించిన తరుణంలో అతడి స్పందన రావడం గమనార్హం. ఈ మేరకు ఫేస్‌బుక్‌లో ఒక వీడియో సందేశాన్ని పోస్టు చేశారు.''ఇదంతా కుట్రలో భాగమే. ఆమెకు ఏమైనా జరగొచ్చు. ఈ దాడి ఘటనతో వెలుగులోకి వచ్చిన బిభవ్ కనీసం గట్టిగా కూడా మాట్లాడలేదు. అయితే అతడు ఎవరి ఆదేశాలు అనుసరిస్తున్నాడో చెప్పలేను'' అని వెల్లడించారు. స్వాతి, నవీన్ నాలుగేళ్ల క్రితం విడిపోయారు. అప్పటి నుంచి ఆమెతో మాట్లాడలేదని చెప్పారు. ఆప్ నేత సంజయ్ సింగ్‌కు అంతా తెలుసని, ఆయన నటిస్తున్నారని ఆరోపించారు. ''సంజయ్.. మీరు ఎందుకు నటిస్తున్నారు..? మీకు మొత్తం తెలుసు. ఆ దాడి ఒక కుట్ర. ఇప్పుడు ఆమెను భయపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు'' అని వ్యాఖ్యలు చేశారు.

16.05_Thur-Tharanam 1-8.qxd 5/15/2024 9:08 PM Page 2



# తిరుమల కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి, మే 15 తరణం విలేఖరినియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి బుధవారం రోజు ఉదయం తన అనుచరులతో కలిసి తిరుమలలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగా వచ్చి రైతుల సుభిక్షంగా ఉండాలని అలాగే నియోజకవర్గ ప్రజలంతా కులమతాలకు అతీతంగా సుఖసంతోషాలతో ఉండాలని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని కోరుకున్నానన్నారు..

# పేద బలహీన వర్గాల కుటుంబాలను ఆదుకోవడమే మా లక్ష్యం

ఒంటిమిట్ట మే 15 తరణం విలేఖరి పేద బలహీన వర్గాల కుటుంబాలను ఆదుకోవడమే నూరుల్లా ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆ సంస్థ అధినేత అద్బుల్ సుహాన్ తెలియజేశారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట గ్రామ శివారులో ఉన్న నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ నందు మౌజనులకు, ఇమామ్లకు, నిరుపేద కుటుంబాలకు, వృద్ధులకు వికలాంగులకు బుధవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత అద్బుల్ సుహాన్ మాట్లాడుతూ అల్లా అనుగ్రహంతో పెన్షన్ కార్యక్రమం వికలాంగులకు, వృద్ధులకు, ఇమామ్లకు పంపిణీ చేశామని అన్నారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే ఆ ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. కుల మత తేడా లేకుండా పంపిణీ కార్యక్రమం చేశామని అన్నారు. ఆ ప్రాంత నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు మాట్లాడుతూ మా కుటుంబాల్లో ఏ సమస్య వచ్చిన, వివాహ శుభ కార్యక్రమాల్లో మా కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని అన్నారు. ప్రతి నెల ఆర్థికంగా ఆదుకుంటున్నారని మహిళలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సిద్ధవటం , నందలూరు రాజంపేట కోడూరు తదితర పల్లె ప్రాంతాల వాసులు పాల్గొన్నారు.

# నాగార్జున రెడ్డిని పరామర్శించిన బిజెపి నాయకులు

### పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట.మే.15 (తరణం ప్రతినిధి)ఈనెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరఫున ఏజెంట్ గా ఉన్న నాగార్జున రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రౌడీలు కొట్టడం జరిగిందనీ, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మూడు రోజులు అవుతున్న దాడి చేసిన వారిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజంపేట, రైల్వే కోడూరు ఎన్నికల ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ అన్నారు. మంగళవారం రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగార్జున రెడ్డిని వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, సంఘటన జరిగి రెండు రోజులైనా పోలీసులు ఇంతవరకు చర్య తీసుకోక పోవడం దురదృష్టకరమన్నారు. చిట్వేల్ మండలం నాగవరం పోలింగ్ బూత్ లో బిజెపి తరఫున ఎన్నికల ఏజెంట్గా ఉన్నటువంటి నాగార్జున రెడ్డి వైకాపా నాయకులు రాళ్లతో దాడి చేశారనీ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చి రెండు రోజులైనా ఇంతవరకు దోషులపైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జున రెడ్డికి బర్రె ఎముకలు విరిగి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడని వారం రోజులు చికిత్స తీసుకోవాలని ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ ఎల్లారెడ్డి తెలిపారన్నారు. ఇంత పరిస్థితి నెలకొన్న



పోలీసులు పక్షపాత వైఖరితో దోషులపై చర్య తీసుకొని వారిని అరెస్టు చేయలేదని, తక్షణమే అరెస్టు చేయాలని ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి పట్టుపగల ఆదినారాయణ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. హరి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి జే.కే నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్ లో 144 సెక్షన్ అమలు..

### సభలు, సమావేశాలు,ర్యాలీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.. డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి.



నెల్లూరు 15(తరణం బ్యూరో )సబ్ డివిజన్ లో 144 సెక్షన్ అమలులో ఉందని,ఎవరైనా నిరసనలు, ర్యాలీలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.గూడూరు పట్టణంలోని గడియారం స్థంభంవద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గూడూరు పట్టణంలోని గడియారం సంభంవద్ద డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...సార్వత్రిక ఎన్నికలు ముగిసినా..144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎక్కడైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలంటే పోలీసు అనుమతి తీసుకోవాలని తెలిపారు. చిల్లకూరు గ్రామంలో ఎన్నికల రోజు జరిగిన ఘర్షణపై ఇప్పటికే విచారణ చేస్తున్నామని,ఘర్షణకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సీఐలు పాపారావు, వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరు లో మురుగుతో సతమతం...

### ప్రజలు సమస్యలు పట్టించుకోని పురపాలక సంఘం



నెల్లూరు మే 15(తరణం బ్యూరో )గూడూరు పురపాలక సంఘం పరిధిలోని చెన్నూరు గ్రామంలో సమస్యలు తిష్ట వేశాయి...ప్రజల కనీస అవసరాలను పురపాలక సంఘం తీర్చలేకుంది...గతంలో పంచాయితీ పరిధిలో ఉన్నప్పుడైనా అరకొర పనులు జరిగేవని స్దానికులు వాపోయారు.గూడూరు పురపాలక సంఘం పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఏర్పాటై ఉన్న గమళ్ళపాళెంలో అన్నీ సమస్యలే...చెన్నూరును గూడూరు పురపాలక సంఘం పరిధిలో కలిపినప్పటినుండి ప్రజలకు కనీస వసతులు సమకూరడంలేదు... గతంలో పంచాయితీ పరిధిలో ఉన్న సిబ్బంది అప్పుడప్పుడైనా పనులు చేసేవారని స్థానికులు



తెలిపారు. గత మూడేళ్ళుగా సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి.. గమళ్ళపాళెంలో మురుగుకాలువల్లో సిల్టును తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.. కాలనీలో వీది దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. విష సర్పాల బెడద కూడా ఉంటోంది.. ఇదే విషయమై స్థానికులు శివాభి న్యూస్ తో మాట్లాడుతూ... వీదుల్లో మురుగును తొలగించాలని కోరారు. వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఇకనైనా పురపాలక అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు వివరించారు.

# ఎమ్మెల్యే మేడ కారు డ్రైవర్ పై దాడి



రాజంపేట.మే.15 (తరణం ప్రతినిధి)రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి కారు డ్రైవర్ మహేష్ పై వైకాపా నాయకులు దాడికి పాల్పడ్డారు. రాజంపేట మండలం వడ్డేపల్లి వద్ద మంగళవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. అదే గ్రామానికి చెందిన మహేష్ పోలింగ్ రోజు టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యానికి ఓట్లు వేయించారనే కారణంతో అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు పెంచలయ్య కొంతమందితో కలిసి ఇంటి వద్దకు వచ్చి దాడికి పాల్పడ్డారని బాధితుడి మహేష్ భార్య ఆరోపించారు. దాడిలో మహేష్ తలకు బలమైన గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి తన సెల్ ద్వారా బాధితునికి ఫోన్ చేసి ఫోన్లో పరామర్శించారు. అదేవిధంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. దీంతో మన్నూరు పోలీసులు గాయపడిన మహేష్ రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మానవత్వాన్ని పరిమళించేలా హెల్పింగ్ మైండ్స్ సేవలు.

### సొంత నిధులతో మదనపల్లి ముఖ్య కేంద్రం గా ఎన్నో సేవా కార్యక్రమాలు.
### యువతలో సేవా భావం నింపుతూ ఎవరు లేని వారికి ఆత్మ బంధువులు హెల్పింగ్ మైండ్స్ బృందం.

మదనపల్లి మే 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం వారపు సంతలో బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.చనిపోయిన వ్యక్తి ఎవరనేది తెలియక పోవడంతో అతని చేతి పై ఉన్న త్రిశూలం పచ్చ బొట్టు ఆధారంగా హిందువు అని గుర్తించి అతని దహన సంస్కరాలు నిర్వహించ డానికి హెల్పింగ్ మైండ్స్ బృందానికి మదనపల్లి టూ టౌన్ ఎస్ ఐ ఇనాయతుల్లా సమాచారం అందించారు.హెల్పింగ్ మైండ్స్ బృందం జిల్లా ఆసుపత్రికి చేరుకొని దహన సంస్కరాలకు పూర్తి ఖర్చు ను తమ సంస్థ సభ్యులు చందాలు వేసుకొని మృత దేహానికి హిందు స్మశాన వాటికలో సాంప్రదాయ బద్దంగా



అంతిమ సంస్కరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్, సంస్థసభ్యులు ఆనంద్, బావజాన్, ఇలియాజ్, శశి,కిరణ్ లు పాల్గొన్నారు.

# సృజనాత్మకతకు, ఆధునిక హంగులు.

## కుమ్మరుల ప్రతిభ కు అద్దం పడుతున్న ప్రతిమలు. కొనుగోలు దారులు మనస్సు దోచుకొంటున్న టెర్ర కోట మట్టి బొమ్మలు.

మదనపల్లి మే 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తరాలు గా కొనసాగుతు వస్తున్న కుల వృత్తికి సృజనాత్మకతతో, ఆధునిక హంగుల ను జోడించి కుమ్మరులు రాణిస్తున్నారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, తమ ప్రతిభ, నైపుణ్యంతో వినియోగదారుల మనస్సు దోచుకొంటున్నాయి టెర్రకోట మట్టి బొమ్మలు. ఒకప్పుడు కేవలం కుండల తయారీకే పరిమితమైన కుమ్మరులు, నేడు వారి వృత్తికి ఆధునిక హంగులు ను కలబోసి వారు తయారు చేసిన ఉత్పత్తులను దిశ దిశల మార్కెటింగ్ చేసి ప్రజాదరణను చూరగొంటున్నారంటే అతిశయోక్తి కాదు. అయితే మార్కెటింగ్ అవకాశాలు సన్నగిల్లాయిని, అంతే కాకుండా గతంలో మాదిరిగా వారి స్వయం ఉపాధికి వీలుగా ప్రభుత్వం మార్కెటింగ్ చేసు కోవడానికి ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి, ప్రోత్సహించడం జరిగేది. అయితే నేడు ఆ పరిస్థితి లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు.మదనపల్లె, తంబళ్ళపల్లె, పుంగనూరు, పలమనేరు, పీలేరు నియోజక వర్గాల్లో ఇప్పటికే కుమ్మరులు సాంప్రదాయ కుండల తయారీకి స్వస్తి పలికి, సరికొత్త పద్ధతులను అవలంభిస్తు, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చు కొంటున్నారు. ఇందుకు బీజం పడిన కురబలకోట మండలం అంగళ్ళులో నేడు కుమ్మరులు, టెర్రకోట బొమ్మల తయారీని కుటీర పరిశ్రమగా మలుచుకొని జీవనం సాగిస్తు, రాణిస్తున్నారు. అలాగే సమాజానికి స్ఫూర్తిని నింపి ఆదర్శంగా నిలిచారు. ఇక్కడ ఎందందరి కో టెర్రకోట బొమ్మల తయారీలో శిక్షణను అందిస్తు, సొంతగా రాణించడానికి మార్గ దర్శకులుగా మారారు. జాతీయ రహదారుల వెంబడి వారి తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించడమే కాకుండా స్థానికంగా అమ్మకాలను పెంచుకుంటూ మార్కెటింగ్ లో పురోగతి చెందు తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల తో పాటు, దేశం నలుమూలలకు టెర్రకోట బొమ్మల ఖ్యాతిని వ్యాప్తి చేశారు. వినియోగదారుల అభిరుచులకు




తగ్గట్టుగా బొమ్మలు చేయడానికి వీలుగా వీరికి నైపుణ్య శిక్షణను అందించి, సాంకేతిక పరిజ్ఞానం జోడిస్తే మరింతగా రాణిస్తారనడంలో అతిశయోక్తి లేదు. మార్కెటింగ్ సౌకర్యం విస్తరించుకోనేలా ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నారు. కాగా ఈ ప్రాంతం లో పర్యటించే ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిదులు, మట్టి బోమ్మల్లో జీవం ఉట్టి పడే విధంగా తయారు చేస్తున్న విధానాన్ని, కొలువుదీరిన టెర్రకోట బొమ్మలు నాణ్యత పై ప్రసంశలు గుప్పించిన దాఖలాలు కోకొల్లలుగా వున్నాయి. టెర్రకోటకు తిరిగి గత వైభవాన్ని తీసుకొచ్చి మరింత మందికి ఉపాధిని అందించే వృత్తిగా తీర్చి దిద్దడానికి వీలుగా, ముడిసరుకు పనిముట్లు, ప్రభుత్వం రాయితీతో అందింది టెక్నాలజీని వినియోగించు కొనేలా ప్రోత్సహిస్తే మరింతంగా రాణించడానికి, మరింత మందికి జీవనాధారం అవుతుంది. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కమలాపురంమండలానికి 50 క్వింటాళ్ల, జీలుగలు. మంజూరు.

కమలాపురం, మే 15(తరణం విలేకరి)కమలాపురం మండలంలోని వరి సాగు చేయు రైతులకు మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమలాపురం మండలానికి 50 క్వింటాళ్ల జీలుగల విత్తనాలు 4 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలు మంజూరు అయినవి. మండలంలోని కావలసిన రైతులు మీ దగ్గరలోని రైతు భరోసా కేంద్రం కు సంప్రదించి మీ పట్టాదారు పాసుబుక్కు ఆధార్ కార్డు మొబైల్ ఫోన్ తీసుకెళ్లి బయోమెట్రిక్ ద్వారా జీలుగలు పొందగలరు. జీలుగలు క్వింటాల్ పూర్తి ధర 8800 /- ప్రభుత్వ రాయితీ 4400/- ( 50% సబ్సిడీ ) రైతు వాటా 4400 /- ఎకరాకు 10 కేజీల బ్యాగు ఒకటి చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు 5 బ్యాగులు 50 కేజీలు జీలుగలు ఇవ్వడం జరుగుతుంది. అలాగే పిల్లి పెసలు క్వింటాల్ పూర్తి ధర 13400/- ప్రభుత్వం రాయితీ 6700/-(50% సబ్సిడీ ) రైతు వాటా 6700/- ఎకరానికి 8 కేజీల బ్యాగు ఒకటి చొప్పున గరిష్టంగా 5 ఎకరాల వరకు 5 బ్యాగులు 40 కేజీలు ఇవ్వడం. కావలసిన రైతులు మీ దగ్గరలోని రైతు భరోసా ను సంప్రదించగలరు. అలాగే జీలుగులు సాగు చేసుకోవడం వలన నేల యొక్క సేంద్రియ కార్బనము పెరుగుతుంది. నేలకు నత్రజని ,భాస్వరం పొటాష్,మరియు సూక్ష్మ పోషకాలు అందచేయడం జరుగుతుంది. నేల గుళ్ళ బారి మురుగు నీరు పోవడానికి దోహద పడుతుంది. జీలుగ వలన చౌడు భూములలో చౌడు విరిగిపోతుంది.కావున రైతులు తప్పని సరిగా పచ్చి రొట్ట ఎరువులను వినియోగించుకోవాలని మండల అధికారి ఎం సరస్వతి తెలిపారు.

# అందరూ చూపు రాజంపేట వైపు

రాజంపేట.మే.15 (తరణం ప్రతినిధి) సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాజంపేటకు మెడికల్ కాలేజీ, జిల్లా కేంద్రాన్ని స్థానిక నేతలు మంజూరు చేయించలేకపోవడం, అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి బాధిత గ్రామాల ప్రజలకు ఇంతవరకు న్యాయం జరగకపోవడంతో గత మూడు సంవత్సరాలుగా పదునైన విమర్శనాస్త్రాలు అలుపెరుగని పోరాటం కొనసాగించిన రాజంపేట ప్రజలు ఓటర్లు టిడిపి అభ్యర్థి సుగవాసి వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. చివరి వరకు రాజంపేట టికెట్టు రేసులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు ఉన్నారు. అయితే చివరి సమయంలో సుగవాసి బాలసుబ్రమణ్యం కు అధిష్టానం టికెట్ ఇచ్చారు. అప్పట్లో బత్యాలను కాదని అధిష్టానం సుగవాసికి టికెట్టు ఎలా ఇస్తారని బత్యాల వర్గీయులు తో పాటు సీనియర్ టిడిపి శ్రేణులు అధిష్టానం పై విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి వర్గీయులు కూటమికి మద్దతు పలికారు.చివరకు అందరూ ఏకమై ఎన్నికల్లో పనిచేశారు. దీంతో వైసిపి వారు ఓటుకు 3000 చొప్పున నగదును పంపిణీ చేసి ఓటర్లను తమ వైపు తిప్పుకున్నట్లు బలంగా చెబుతున్నారు. చివరి సమయంలో సుగవాసి బాలసుబ్రమణ్యం ఓటర్లకు నగదు పంపిణీ చేయడంలో విఫలం కావడంతో కొంతమంది కూటమి పార్టీల లోని నాయకులు ఆయనపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిష్టానంతో చెప్పి ఎన్నికల రోజు రాత్రి సమయంలో ఓటర్లకు నగదును పంపిణీ చేశారు. దీంతో రాజంపేటలో ఎన్నికలు నువ్వా నేనా అన్న చందంగా జరిగాయి. ఓటర్లు కూడా ఇరు పార్టీల వద్ద డబ్బు తీసుకున్నారు. డబ్బు తీసుకున్న కృతజ్ఞతో ఓట్లు వేశారా లేక రాజంపేటలో ఎలాంటి అభివృద్ధి లేదని కసితో ఓట్లు వేశారా అన్న విషయంపై ఓటరు నాడి అంతు పట్టడం లేదు. దీంతో ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయని ఎవరు గెలుస్తారో ఎవరు చూస్తారు అని ఉత్కంఠ భరితంగా అందరూ చూపు రాజంపేట వైపే పెట్టారు.

# సొంత ఖర్చులతో మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసిన వార్డు మెంబర్ వజ్రాల బ్రహ్మయ్య





బ్రహ్మంగారి మఠం, మే 15(తరణం విలేఖరి) మండల కేంద్రంలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీ పరిధిలోని 5 వ వార్డు మెంబర్ గా గెలిచిన కొత్తూరు వజ్రాల బ్రహ్మయ్య పంచాయతీ లోని వార్డు మెంబర్లకు ఆదర్శనీయంగా సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు చేపట్టడం భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్న చిన్నపాటి కనీస సౌకర్యాలను భక్తులకు, స్థానికులకు మంచి నీటిని, కుళాయిల ద్వారా అందించడంతో పాటు కుళాయిలు పటిష్టంగా ఉండేలా దిమ్మెలు ఏర్పాటు చేయడం హర్షించ తగ్గ విషయమని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సుమారు ఒక లక్ష రూపాయల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ మంచినీటి సౌకర్యాలను వేసవికాలం ప్రారంభం లోనే ఏర్పాటు చేసినట్లు తెలిసింది. బ్రహ్మంగారి ఆరాధన సమయంలో ఎంతో మందికి దాహం తీర్చడానికి, స్నానాలు చేయడానికి చాలా ఉపయోగపడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. బ్రహ్మంగారి పుణ్యక్షేత్రానికి నిత్యం వందలాది మంది భక్తులు రావడం జరుగుతుందని, భక్తులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేయడానికి నిధులను పంచాయతీకి కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. వార్డు మెంబర్గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి వార్డులో ఉన్న వారికి, వార్డులో లేని వారికి కూడా తన వంతు సహాయం అధికారులను ఒప్పించి చేస్తూ ఉండేవారు. మండలంలోని పంచాయతీల వార్డు మెంబర్లకు ఆదర్శ ప్రాయంగా వీరి సేవలను కొనియాడుతున్నారు.

# వైభవంగా బ్రహ్మంగారి 331 ఆరాధన

## - ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



బ్రహ్మంగారి మఠం, మే 15(తరణం విలేఖరి)జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 331 వ ఆరాధన గురుపూజ మహోత్సవాలు 14 వ తేదీ మంగళవారం నుండి 19 వ తేది ఆదివారం వరకు ఆరు రోజులపాటు వైభవంగా నిర్వ హించనున్నట్లు మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పేర్కొన్నారు. మంగళవారం ప్రారంభమైన బ్రహ్మంగారి 331 ఆరాధన గురుపూజ మహోత్సవాలు ప్రత్యేక పూజలతో ప్రారంభించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక పూజలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మఠం యాజమాన్యం తెలిపారు. సరస్వతీ నది తీరంలో శ్రీ కీలక నామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి క్రీ.ఎ.శ.ఎ 1608 లో జన్మించారు. కందిమల్లాయ పల్లెలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని పెద్దకొమర్ల శివ కోటయ్యాచారి పుత్రికైన శ్రీ గోవిందమాంబను వివాహం చేసుకున్నారు. 5 మంది పుత్రులను, ఒక పుత్రికను సంతానముగా పొందారు. మహమ్మదీయ తెగకు చెందిన సిద్దయ్యను శిష్యుడుగా స్వీకరించారు. బ్రహ్మంగారి మహిమలు గుర్తించిన కక్కయ్య తన భార్య శరీరంలో దేవతలు ఉంటారని తను చూడాలని భార్యను ఖండించిన హరిజనుడగు కక్కయ్యకు జ్ఞానోపదేశం చేసి అతని భార్య ముత్యమ్మను జీవంపోసి బ్రతికించాడు. క్రీ.ఎ.శ" 1608 లో జన్మించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 85 సంవత్సరాల తర్వాత క్రీ.ఎ.శ.ఎ 1693 న శ్రీముఖనామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమిన సజీవ సమాధి నిష్ఠ వహించారు. ఏడవ తరం



11 వ మఠాధిపతి స్వర్గీయ శ్రీ వెంకటేశ్వర స్వామి పెద్ద కుమారుడు నొస్సం శ్రీ వెంకటాద్రిస్వామి సోదరులందరి సమక్షంలో శ్రీ క్రోధనామ సంవత్సర వైశాఖశుద్ధ దశమి 17 శుక్రవారం జీవసమాధి నిష్ఠ వహించిన పవిత్ర సుదినం. దూర ప్రాంతాల నుండి రానున్న భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మైదుకూరు రూరల్ సీఐ ఆధ్వర్యంలో స్థానిక యస్ఐ విద్యాసాగర్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు చేపట్టనున్నారు. ఈ ఆరాధన ఉత్సవాల్లో ప్రమాదాలను నివారించడానికి బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు సందర్శించడంతో పాటు స్నానములు కూడా నిషేధించినట్లు సీఐ పేర్కొంటున్నారు. జగన్మాత శ్రీ ఈశ్వరిదేవి అమ్మవారి మఠం నందు మఠాధిపతులు శ్రీ వీర శివ కుమార్ స్వాముల ఆధ్వర్యంలో బ్రహ్మంగారి 331 ఆరాధన గురుపూజ మహోత్సవాలు 14 నుండి వారం రోజులు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ ఈశ్వరిదేవి మఠం పర్యవేక్షణలో ప్రత్యేక పూజలతో, అన్నదానం తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించనున్నారు.



# వెలుగు స్కూల్ నందు ఘనంగా విజయ స్వప్న జన్మదిన వేడుకలు.

## విద్యార్థులకు అన్నదానం, పండ్లు పంపిణీ. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రీన్ హార్ట్ సభ్యులు.



మదనపల్లి మే 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం అమ్మ చెరువు మిట్ట వెలుగు స్కూల్ నందు తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక కళల విభాగం జిల్లా అధ్యక్షులు డాన్స్ రెడ్డెప్ప కుమార్తె విజయ స్వప్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం గ్రీన్ హార్ట్ సభ్యుల తో కలసి వెలుగు చిన్నారులు, వృద్ధులు సమక్షంలో జరిగిన కార్యక్రమానికి గ్రీన్ హార్ట్ సభ్యులు యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, జై బీమ్ పార్టీ నాయకులు కోనా భాస్కర్, మల్లి కార్జున నాయుడు, బొమ్మిశెట్టి పురుషోత్తం, జయ, దయ్యాల మల్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, అదెప్ప, వేణు, బి యం రెడ్డి శేఖర్, శ్రీనాథ్, కాశీ శ్రీరామ్, రమణ, సిబిఎన్ రెడ్డి శేఖర్ మరియు డాన్స్ రెడ్డెన్న కుటుంబ సభ్యులు జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. విద్యార్థుల కు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. అలాగె అందరికి నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. జన్మదినాన్ని జరుపుకొంటున్న విజయ స్వప్న కు గ్రీన్ హార్ట్ సభ్యులు, వృద్దులు, వెలుగు సిబ్బంది, చిన్నారులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విజయ స్వప్న భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజు వేడుకలు శ్రీ వారి ఆశీస్సులతో జరుపు కోవాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండడమే కాకుండా ఉన్నత లక్ష్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందు కోవాలని దీవించారు. అనంతరం వృద్దులకు, చిన్నారులకు భోజనాలు ఏర్పాటు చేశారు.అనంతరం డ్యాన్స్ రెడ్డెప్ప మాట్లాడుతూ తన కుమార్తె పుట్టినరోజు వేడుకలు వెలుగు పాఠశాల నందు జరుపుకోవడం ఆనందంగా ఉ ందన్నారు. తన కుమార్తెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

16.05_Thur-Tharanam 1-8.qxd 5/15/2024 9:08 PM Page 4



# వైభవంగా భద్రావతి భావనారాయణ స్వామి కళ్యాణం



రాజంపేట.మే.15 (తరణం ప్రతినిధి)రాజంపేట మండలం బోయినపల్లి గ్రామంలోని భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో వేద పండితులు,మంత్రోచ్చారణాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ బద్రావతి సమేత భావనారాయణ స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి బోయినపల్లి గ్రామంలోని మహిళలు భక్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణాన్ని తిలకించి పరవశించారు. కళ్యాణానికి హాజరైన భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పురవీధుల్లో శ్రీ బద్రావతి భావనారాయణ స్వామి వారిని ఊరేగించారు.

# స్వీప్ కార్యక్రమాలతో జిల్లాలో పెరిగిన పోలింగ్ శాతం

## 2019 ఎన్నికల్లో 76.91, 2024లో 79.63 శాతం ఓటింగ్ నమోదు

## కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు, మే 15(తరణం బ్యూరో )భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఆధ్వర్యంలో జిల్లాలో ముమ్మరంగా చేపట్టిన ఓటరు అవగాహన (స్వీప్) కార్యక్రమాలు సత్ఫలితానిచ్చాయి. దీంతో 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శాతం 2019 ఎన్నికల పోలింగ్ కంటే ఎక్కువగా నమోద్కెంది. సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల్కెనప్పటి నుంచి ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా మొదలుపెట్టారు. మే 13 పోలింగ్‌దే వరకు కూడా ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించి స్వీప్ కార్యక్రమాలను ప్రతి గ్రామంలోనూ చేపట్టారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు స్వీప్ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి ఓటర్లలో చైతన్యం కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించారు. స్వీప్ కార్యక్రమాల్లో ప్రధానంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించడం, ఎల్ఈడి స్క్రీన్లతో కూడిన వాహనాల్లో ఓటు వినియోగం, ఆవశ్యకత, ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలపై ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అలాగే నగరంలోని ప్రధాన కూడళ్లు, ప్రాంతాల్లో వాల్‌పోస్టర్లు



అంటించి ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటుహక్కు ప్రాధాన్యత అందరి తెలిసేలా విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలు, మానవహారాల వలన ప్రజల్లో బాగా అవగాహన కలిగింది. పోలింగ్ తేది అయిన మే 13 పోలింగ్‌దే ప్రతిఒక్కరికి బాగా గుర్తుండేలా ముమ్మర ప్రచారం నిర్వహించారు. యువతకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కలిగేలా జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జిల్లాస్థాయి అధికారులు, ప్రముఖులతో ప్రారంభించిన ఓటరు సెల్ఫీబూత్‌లు బాగా ఆకట్టుకున్నాయి. అలాగే ఓటు ఎక్కడుందో తెలుసుకునేందుకు ప్రధాన కూడళ్లలో ఏర్పాటుచేసిన ఓటరు సహాయ కేంద్రాలు కూడా బాగా ఉపయోగపడ్డాయి. చాలామంది ఈ కేంద్రాలకు వచ్చి తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని ఓటుహక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గానికి ఒక పింక్ పోలింగ్ కేంద్రం, యువత కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలు, దివ్యాంగ ఉద్యోగులతో నడిచే పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలు తీర్చిదిద్ది ఓటర్లను ఆకర్షించారు. మహిళలు ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాన్ని పింక్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటుచేసి మహిళలకు ఘనస్వాగతం పలికి మహిళలందరూ ఓటుహక్కు వినియోగించునేలా ఆహ్లాదకర వాతావరణం కల్పించారు. ఈ స్వీప్ కార్యక్రమాల వలన జిల్లాలో గతం కంటే ఎక్కువ పోలింగ్ శాతం నమోద్కెంది.

# టిడిపి నేతలపై దాడులను ప్రేరేపించేందుకే ముఖ్యమంత్రి విదేశీ పర్యటన

## టిడిపి అభ్యర్థి సుగవాసి అత్యధిక మెజార్టీతో గెలవడం తధ్యం

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా బాబు



రాజంపేట.మే.15 (తరణం ప్రతినిధి) ఈనెల 13వ తేదీన జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజానీకం కూటమికే మద్దతు పలికారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్నటువంటి టిడిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో టిడిపి విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. వైసిపి ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయి కూటమి ప్రభుత్వానికి మద్దతు పలికారు అన్నారు. రాజపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించని వైసిపి ప్రభుత్వానికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారన్నారు. అన్ని సర్వేలు కూడా కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఫలితాలు వస్తున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం అన్నారు. రాజంపేటకు మెడికల్ కళాశాలను కూడా రాకుండా అడ్డుకున్న మిథున్ రెడ్డికి ఈసారి ఓటమి తప్పదు అన్నారు. అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరుగుతున్న పోలీస్ వ్యవస్థ నిమ్మకు నిరత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విదేశీ పర్యటన టిడిపి నేతలపై దాడులు చేసేందుకే అన్నారు. గతంలో కూడా ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేశారని గుర్తు చేశారు. ఓటమి భయంతోనే వైసీపీ నేతలు టిడిపి నేతలపై దాడులు చేస్తున్నారన్నారు. కరుడుగట్టిన వైసిపి నాయకులు కూడా కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేశారన్నారు. పోలింగ్ సమయంలో వైకాపా నాయకులు టిడిపి ఏజెంట్లను ఎంతో రెచ్చగొట్టినప్పటికీ టిడిపి ఏజెంట్లు సమన్వయం పాటించారన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్నటువంటి పోలీసులు కూడా వైసిపి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారన్నారు. ఏది ఏమైనప్పటికీ జూన్ 4వ తేదీన జరిగే కౌంటింగ్ లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెప లాడుతుంది అన్నారు. చివరగా ఇటీవల టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికైన మేడా విజయ శేఖర్ రెడ్డిని టిడిపి నాయకులు, కార్యకర్తలు శాలవాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు భారతాల శ్రీధర్, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు రాము యాదవ్, శేషారెడ్డి, వాణి శంకర్, హరీష్ రాయల్, సునీల్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, రమణ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే రికార్డు స్థాయిలో అత్యధికంగా 81.86 % పోలింగ్ నమోదు

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

అమరావతి మే15 (తరణం బ్యూరో) దేశంలో జరిగిన నాలుగు దశల సార్వత్రిక ఎన్నికల్లో రికార్డు స్థాయిలో అత్యధికంగా రాష్ట్రంలోనే 81.86 శాతం పోలింగ్ నమోదు అయిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఈ నెల 13 న రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఈవిఎం ల ద్వారా 80.66 శాతం ఓట్లు నమోదు కాగా, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2 శాతం ఓట్లు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల చరిత్రలో ఇంత భారీ స్థాయిలో ఓట్లు నమోదు కావడం రికార్డు అన్నారు. బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలోని ఎన్నికల మీడియా సెంటర్ లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ నెల 13 న రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో పోల్ అయిన ఓట్ల వివరాలను తెలిపారు. రాష్ట్రంలో ఈ నెల 13 న జరిగిన పోలింగ్ తో సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన ఘట్టం ముగిసిందన్నారు. ఈ ఎన్నికల్లో ఈవిఎం ద్వారా 80.66 శాతం పోలింగ్ నమోదు కాగా, ఉద్యోగులు, అత్యవసర సర్వీసు ఓటర్లు, 85o వృద్దులు, దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2 శాతం పోలింగ్ నమోదు అయిందన్నారు. ముందుగా తాము ఊహించినట్లుగానే ఈ రెండు కలుపుకుని అత్యధిక మొత్తంలో 81.86 శాతం ఓట్లు ఈ సార్వత్రిక ఎన్నికల్లో నమోదు అయినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో ఈవిఎం ల ద్వారా అత్యధిక మొత్తంలో 80.66 శాతం పోలింగ్ నమోదు కాదా, 2014 ఎన్నికల్లో 78.41 శాతం, 2019 ఎన్నికల్లో 79.77 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఆయన తెలిపారు. తమ సహోద్యోగులు, జిల్లా ఎన్నికల అధికారు కృషి వల్లే ఈ సారి ఇంత భారీ స్థాయిలో ఓటింగ్ శాతం నమోదు అయ్యేందుకు కారణం అంటూ వారిని అభినందించారు. రాష్ట్రంలో మొత్తం 4,13,33,702 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 3,33,40,560 మంది ఓటర్లు పార్లమెంటరీ ఎన్నికల్లోను, 3,33,40,333 మంది అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఈవిఎం ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 1,64,30,359 మంది, మహిళలు 1,69,08,684 మంది మరియు ఇతరులు 1,517 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాలకు సంబంధించి ఒంగోలులో అత్యధికంగా 87.06 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా విశాఖపట్నంలో 71.11 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా శాసన సభా నియోజక వర్గాలకు సంబంధించి అత్యధికంగా దర్శి నియోజక వర్గంలో 90.91 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా తిరుపతి నియోజక వర్గంలో 63.32 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో తిరుపతి నియోజక వర్గంలో 65.9 శాతం పోలింగ్ నమోదు కాగా ఈ సారి 63.32 శాతానికి తగ్గడానికి ఆ నియోజక వర్గంలో బోగస్ ఓట్లను నియంత్రిచడమే ప్రధాన కారణమని ఆయన తెలిపారు. విశాఖపట్నం పార్లమెంటరీ నియోజక వర్గానికి సంబంధించి గత ఎన్నికల్లో 67 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈ సారి ప్రత్యేకించి విశాఖ పట్టణ ప్రాంతంలో 71.11 శాతం పోలింగ్ నమోదు అవ్వడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఇక పోస్టల్ బ్యాలెట్ విషయానికి వస్తే అన్ని రకాల కేటగిరీలు కలుపుకుని మొత్తం 4.97 లక్షల మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. వీరిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు 4.44 లక్షల పోస్టల్ బ్యాలెట్ లను, 85o వృద్దులు 13,700, దివ్యాంగులు 12,700 మరియు అత్యవసర సర్వీసు ఓటర్లు 27,100 పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మొత్తం మీద పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఆయన తెలిపారు. 2019 ఎన్నికల్లో 2.62 లక్షల పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకోగా ఈ సారి 4.97 లక్షల పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకోవడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో 56 వేల పోస్టల్ బ్యాలెట్లను తిరస్కరించడం జరిగిందని, అయితే ఉద్యోగులు ఎంతో జాగ్రత్తగా ఉన్నందున ఈ సారి అటు వంటి పరిస్థితి తలెత్తలేదన్నారు. పోలింగ్ శాతం ప్రకటన ఆలస్యానికి కారణం%ౌ దేశ, విదేశాల నుండి ఓటర్లు పెద్ద ఎత్తుకు ఓటింగ్ కు తరలి రావడం మరియు చివరి రెండు గంటల ముందు క్యూలైన్లో ఓటర్లు ఎక్కువగా ఉండటం వల్ల నిర్ణీత సమయానికి మించి అర్థరాత్రి వరకూ ఓటింగ్ ప్రక్రియ కొనసాగిందన్నారు. దీనికితోడు 5,600 పోలింగ్ స్టేషన్లలో 1,200 కు పైబడి ఓటర్లు ఉండటం కూడా ఓటింగ్ ప్రక్రియ ఆలస్యానికి కారణమైందన్నారు. దాదాపు 3,500 పోలింగ్ స్టేషన్లలో నిర్ణీత సమయమైన సాయంత్రం 6.00 గంటలకు మించి పోలింగ్ కొనసాగిందని, చివరి పోలింగ్ స్టేషన్ లో తదుపరి రోజు తెల్లవారు జామున 2.00 గంటలకు పోలింగ్



ముగిసిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తదుపరి ఎలక్షన్ టీమ్ లు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు మరియు స్ట్రాంగ్ రూమ్లు వద్ద కు వచ్చే సమయంలో శ్రీకాకుళం, కోనసీమ, ఉదయగిరి తదితర ప్రాంతాల్లో వాతావరణం సహకరించపోవడం కూడా ఆలస్యానికి కొంత కారణం అయిందన్నారు. ఎన్నికలు ముగిసిన తదుపరి రోజు సంబందిత ఆర్.ఓ., పరిశీలకులు అభ్యర్థులతో సమావేశం నిర్వహించి రీపోలింగ్ కు ఏమన్నా అవసరం ఉందా? లేదా? అనే విషయాన్ని సమీక్షిస్తారన్నారు. ఈ సమీక్షలు అనంతరం ఏ ఒక్క పరిశీలకుడు రీపోలింగ్ ను సిఫార్సు చేయకపోవడం వల్ల 25 పీసీలు, 175 ఏసీల్లో పోల్డు అయిన ఈవీఎం లను అన్నింటినీ మంగళవారం రాత్రి 33 ప్రాంతాల్లో నున్న 350 స్ట్రాంగ్ రూమ్ లలో త్రీ టైర్ భద్రత నడుమ సురక్షితంగా భద్రపర్చడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ అంతా ముగిసిన తదుపరే అసలైన పోలింగ్ శాతాన్ని ఖరారు చేయడం జరుగుతుందన్నారు. అందువల్లే పోలింగ్ శాతాన్ని ప్రకటించడంలో కొంత ఆసల్యం జరిగిందన్నారు. హింసాత్మక ఘటనలకు తీవ్రంగా స్పందించిన ఈసీ%ౌ. %ఇక హింసాత్మక ఘటనలకు సంబందించి ఆయన మాట్లాడుతూ పోల్ రోజు కొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు జరినప్పటికీ ఎన్నికల, పోలీస్ యంత్రాంగం వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడం వల్ల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయన్నారు. ఎన్నికల రోజు తొమ్మి ప్రాంతాల్లో ఈవిఎం లను ద్వంసం చేయడం జరిగిందని, సిసి ఫుటేజీ ఆధారంగా అందుకు బాద్యులైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే ఎన్నికల తదుపరి ప్రత్యేకించి తాడిపత్రి, మాచర్ల, చంద్రగిరి, నర్సరావుపేట ప్రాంతాల్లో పలుచోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇటు వంటి హింసాత్మకమైన ఘటనలను ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే డి.జి.పి.తో చర్చలు జరపడం జరిగిందని, పోలీస్ యంత్రాంగం నిన్నటి నుండి ప్రత్యేకమైన చర్యలు చేపట్టిందని, అయా ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. ఈ నాలుగు ప్రాంతాలకు సీనియర్ అధికారులతో పాటు అదనపు పోలీస్ బలగాలను పంపడం జరిగిందన్నారు. సానికంగా జనసంచారాన్ని నియంత్రించడమే కాకుండా సంబందిత పార్టీల అభ్యర్థులను గృహ నిర్బందం చేయడం జరిగిందన్నారు. తదుపరి విచారణ జరిపి పోలీస్ కేసులను కూడా పెట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా 715 ప్రాంతాల్లో పోలీస్ పికెట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో పరిస్థితి పూర్తి స్థాయిలో నియంత్రణలో ఉందని ఆయన తెలిపారు. ఎన్నికల రోజు నాంధేడ్ %-% విశాఖపట్నం రైలు ఆలస్యంగా నడవడం వల్ల అందులో ప్రయాణించే ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అటు వంటి పరిస్థితిలో తమ సూచనల మేరకు అదనపు సీఈఓ పి.కోటేశ్వరరావు ఎంతో చాకచక్యాన్ని ప్రదర్శిస్తూ విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం డి.ఆర్.ఎం.లతో మాట్లాడి ఆ ట్రైన్ గ్రీన్ చానల్ లో వేగంగా గమ్యాన్ని చేరుకునేలా చేశారనిఅభినందించారు. అదే విధంగా మహారాష్ట్రలో ఎన్నికల విధులకు వెళ్లిన వారికి ప్రత్యేక సి.ఎల్. మంజూరు చేయడమే కాకుండా ,వారు నేరుగా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారులు పి.కోటేశ్వరరావు, ఎం.ఎన్. హరేంధర ప్రసాద్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ లో ఈవీఎంలకు భద్రత, పటిష్ట బందోబస్తు మధ్య చేవెళ్లకు తరలింపు

### అర్ధరాత్రి వరకు డీఆర్సీలోనే యంత్రాంగం
### శేరిలింగంపల్లి ఏఆర్ఓ, జడ్సీ స్నేహ శబరీష్

శేరిలింగంపల్లి, మే 15 (తరణం ప్రతినిధి):లోక్ సభ ఎన్నికలుప్రశాంతంగా పూర్తవడంతో శేరిలింగంపల్లి అసెంబ్లీ ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గం కావడంతో భారీ సంఖ్యలో 633 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా అంతే భారీ సంఖ్యలో ఈవీఎం మెషిన్లు వినియోగించాల్సి వచ్చింది. 7లక్షల 58వేల 102 మంది ఓటర్లు ఉండడంతో తగినన్ని ఏర్పాట్ల కోసం శేరిలింగంపల్లి ఎన్నికల అధికారులకు తలకు మించిన భారంగా మారింది. పోలింగ్ పూర్తయిన తర్వాత గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ (డి.ఆర్.సి) కేంద్రాలకు ఈవీఎంలు, వివి ప్యాట్ యంత్రాలను చేర్చారు. సోమవారం అర్ధరాత్రి వరకు పోలింగ్ ఆఫీసర్ల నుండి ఎన్నికల సామాగ్రిని ఏఆర్స్నేహ శబరీష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎన్నికల అధికారులు స్వీకరించారు. రిటర్నింగ్ ఆఫీసర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక పరిశీలించారు. మంగళవారం ఉదయం ఈవీఎం యంత్రాలతో కూడిన వాహనాలను పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య శేరిలింగంపల్లి ఏఆర్ పర్యవేక్షణలో చేవెళ్లలోని బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల భవనంలోకి తరలించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి కేటాయించిన స్ట్రాంగ్ రూములలో ఈవీఎం యంత్రాలను



భద్రపరిచారు. అనంతరం స్ట్రాంగ్ రూములకు సీల్ వేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏఆర్ఓ స్నేహ శబరీష్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు ఈవీఎం మెషిన్ల భద్రత ప్రక్రియన పరిశీలించారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను నాణ్యతగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ ఆదేశాలు

నిర్మల్ మే15(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లాలో నాణ్యతా ప్రమాణాలతో అమ్మఆదర్శ పాఠశాల పనులను చేపట్టాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మఆదర్శ పాఠశాల పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. జూన్ 5 లోగా పనులను పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అమ్మఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ లలో త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, మరుగుదొడ్లకు, నీటి సదుపాయం, కాంపౌండ్ వాల్ రిపేర్లు, విద్యుత్ పనులు, స్లాబ్ ల మరమ్మత్తులు, గ్రిల్స్ ఏర్పాటు, పెయింటింగ్స్ వంటి పనులు, మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. పనుల ప్రారంభం ముందు, తర్వాత ఫొటోలతో కూడిన నివేదికలను సమర్పించాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలల వారీగా చేపట్టిన పనులు, మరమ్మత్తులకు సంబంధించిన వివరాలను మండలాల వారీగా సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో రవీందర్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ





శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు, ఇంజనీరింగ్, మున్సిపల్ శాఖల అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పరిశీలించాలి

### కలెక్టర్ ఆదేశం

నిర్మల్ మే15(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లాలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ధాన్యం కొనుగోళ్లు, వర్షాల వలన రైతులు నష్టపోకుండా తీసుకోవాల్సిన చర్యలు, సి ఎం ఆర్ సరఫరా తదితర అంశాల పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందులు తేలేత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, క్లినింగ్ మిషన్, గన్నీ బ్యాగ్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, తరలింపుకు అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో కేంద్రాలను పర్యవేక్షించి రోజూ వారి రిపోర్టులను సమర్పించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం



సీఎంఆర్ సరఫరా పై మిల్లుల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎస్ వో నందిత, డీఎం సివిల్ సప్లైయిస్ శ్రీకళ, డీసీవో నర్సయ్య, డీఆర్డీవో విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, మార్కెటింగ్ ఏడీ అశ్వాక్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నర్సుల దినోత్సవ వేడుకలు.

### .రామస్వామి యాదవ్

శేరిలింగంపల్లి, మే 15 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల పద్మా రెసిడెన్సీ అపార్ట్ మెంట్స్ (ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర) నందు ' "ఫ్లోరెన్స్ నైటింగేల్"' జయంతి వేడుకలను ఇ.దేవానంద్ యాదవ్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఫ్లోరెన్స్ నైటింగేల్' చిత్రానికి పుష్పాంజలి ఘటించి, క్రొవ్వొత్తులను వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మధుసూదన్ (సివిల్ సర్జన్, ఆర్థో, జిల్లా వైద్యశాల, రంగారెడ్డి జిల్లా) విచ్చేసి వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ (ఏమ్స్ టిమ్స్, ఎస్డీ ఐ హాస్పిటల్,సిజి హెచ్ ఎస్, ఉర్దూ యూనివర్సటి, హెల్త్ సెంటర్, హెచ్ సి యు హెల్త్, సెంటర్, డిస్ట్రిక్ట్ హాస్పిటల్ కొండాపూర్, లింగంపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ హెల్త్ సెంటర్, హఫీజ్ పేట, భేల్ జనరల్ హాస్పిటల్, ఈఎస్ ఐ ఆర్ సి పురం, ఏరియా హాస్పిటల్ పఠాన్ చేరు వైద్యశాలలలో పనిచేస్తూ ఉత్తమ సేవలందించిన సేవామూర్తులైన 80 మంది నర్సులకు "ఫ్లోరెన్స్ నైటింగేల్ పురస్కారం"తో (జ్ఞాపిక, శాలువా, పుష్పగుచ్ఛం) ఘనంగా సత్కరించి తదనంతరం మాట్లాడుతూ " రోగులకు వైద్యులు ఇచ్చే ఔషధం ఎంత ముఖ్యమో నర్సులు చేసే సేవలు కూడా అంతే ముఖ్యం" అని అన్నారు. ""ఫ్లోరెన్స్ నైటింగేల్ 1820 మే 12న ఇటలీలో ఒక సంపన్న కుటుంబంలో జన్మించారు. చిన్నతనం నుండి సేవాతత్వాన్ని అలవరచుకున్న వ్యక్తి నైటింగేల్" అని అన్నారు. "మానవసేవే మాధవసేవగా భావించి మానవులకు సేవ చేయడానికి నర్సు వృత్తి సరైనదని భావించి ఈ వృత్తిని ఎంచుకొని ఆనాటి సమాజ కట్టుబాట్లను ఎదిరించి ఎన్నో కష్టాలను చిరునవ్వుతో ఎదుర్కొన్నటువంటి ధీశాలి. ఆ రోజులలో ఆసుపత్రులు శుచీ శుభ్రత లేకుండా చాలా అధ్వాన్నంగా ఉండేవి. ఆవిడ జర్మనీ, ఐర్లాండ్ దేశాలలో తాను పనిచేసిన హాస్పిటళ్ళలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో కృషి చేశారు. 1854 - 56 ప్రాంతంలో క్రిమియాలో ఘోర యుద్ధం జరిగినప్పుడు క్షతగాత్రులైన సైనికులకు నిరుపమానమైన సేవలు అందించి వారికి ధైర్యం చెప్పేది. సహచర నర్సులను తీసుకుని రాత్రి సమయంలో దీపం తీసుకుని క్షతగాత్రులైన సైనికుల వద్దకు వెళ్ళి వారికి వైద్య సహాయాలను అందించి ఆ సైనికుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచింది. ఈ కారణంగా ఆవిడను లేడీ విత్ ల్యాంప్' అంటూ గౌరవించే వారు. ఆ సైనికులలో ఆత్మస్థైర్యాన్ని నింపి మరణాల సంఖ్య తగ్గించారు. ఆమె అనేక గ్రంథాలయాలను ఏర్పాటు చేసి అక్షరాస్యతకై విశేష కృషి చేశారు. ఆవిడ 1860 జూన్ 24న ' ట్రైనింగ్ స్కూల్ ఫర్ నర్సెస్ లండన్ లో స్థాపించడం జరిగింది. ఆమె ' నోట్స్ ఆన్ నర్సింగ్, నోట్స్ ఆన్ హాస్పిటల్స్' అనే గ్రంథాలను రచించారు. అంతర్జాతీయ స్థాయిలో నర్సింగ్ పై పేపర్ ప్రజంటేషన్స్ చేయడం జరిగింది. అప్పటినుండే నర్సులకు తప్పనిసరిగా శిక్షణ ఇవ్వడం అనే విధానం ప్రారంభించబడింది. ఆమెను ' మదర్ ఆఫ్ మోడ్రన్ నర్సింగ్' గా గుర్తించారు. ఆవిడ భారతదేశానికి కూడా ఇతోధిక సేవలు అందించారు. విక్టోరియా రాణి సూచనల మేరకు భారతదేశంలో జరుగుతున్న అధిక మరణాలకు కారణం సరైన శానిటరీ వ్యవస్థ లేకపోవడమే అని ఆవిడ గుర్తించి అవసరమైన శానిటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా మరణాల రేటును తగ్గించ గలిగింది. ఆవిడ మన మధ్య లేకపోయినా సేవానిరతి కలిగిన ప్రతి నర్సులోను ఆవిడ కలకాలం జీవించి ఉంటుంది. నర్సులు, రోగులు గుర్తుంచు కోవలసిన ఆదర్శమూర్తి ' ఫ్లోరెన్స్ నైటింగేల్ అని అన్నారు. నర్సింగ్ వృత్తి ఆవిర్భావానికి, గౌరవానికి ప్రతీక, ఆవిడ అందించిన సేవలను దృష్టిలో ఉంచుకొని ఆవిడ గౌరవార్థం ఆవిడ జన్మదినమైన మే 12ను అంతర్జాతీయ నర్సుల దినోత్సవముగా ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహించు కుంటున్నాము. ఈ సంవత్సరం మన నర్సులు మన భవిష్యత్తు, నర్సులే మన ఆర్థిక, సామాజిక శక్తి సంరక్షకులు' అనే నినాదంతో నిర్వహించు కుంటున్నాము అని తెలిపారు. "ఈనాడు సమాజంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నర్సుల కొరత ఉంది. నేటి యువతీ యువకులు నర్సింగ్ కోర్సులలో ఉన్నత విద్యను అభ్యసించిన యెడల దేశ విదేశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నందున దానిపై దృష్టి సారించాలి" అని కోరారు. ఈ సందర్భంగా నర్సులందరి చేత ఆవిడ జీవితాన్ని సేవానిరతిని ఆదర్శంగా తీసుకొని మనసా, వాచా, కర్మణా రోగులకు సేవలందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దేవానంద్ యావద్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణీ సాంబశివరావు, జనార్ధన్, పాలం శ్రీను, ధర్మసాగర్, వెంకటేశ్వర్లు, బాలన్న, జిల్ మల్లేష్, ఎమ్ ఎస్ రావు, సంతోషి, లక్ష్మీ, నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

# జనవాసాల్లో పంపుల పెంపకం నిషేధం పారిశుద్ధం పాటించాలి



ఖానాపూర్ మే 15(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్ కాలనిలో జనావాసాల పందుల పెంపకం నిషేధమని చైర్మన్ కమిషనర్ రాజురా సత్యం మనోహర్ గౌడ్లు అన్నారు జనాల మధ్య ఖాళీ స్థలంలో చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పందులను పెంచుతున్న యజమాని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం లేదని దానివల్ల కాలనీవాసులు అనారోగ్యానికి గురై వాటి వ్యర్థాలు డ్రైనేజీలో కలవడంతో దుర్వాసన వస్తుందని కాలనీవాసులు కౌన్సిలర్ పరిమిలత సురేష్ కి పిర్యాదు చేశారు దింతో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మున్సిపల్ కమిషనర్ మనోహర్బిసంబంధిత మున్సిపాలిటీ అధికారులతో పందుల యజమాని ఇంటికీవెళ్లి పారిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పందులను జనవాసాల మధ్యలో పెంచడం సరికాదనిఅన్నారు వెంటనే ఇక్కడి పందులను తొలగించి ఊరి బయట పెంచుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాల్లో త్రాగునీరు పరిశుద్ధ పనుల పరిశీలన రత్నకర్రావు



ఖానాపూర్15 (పెంబి )(తరణం బ్యూరో ) గిరిజన మండలమైన ఎన్ని ప్రాంతంలోని అంకెన రాయదారి కర్బంలో ది గోధుమల గ్రామాల్లో పారిశుద్ధ పనులతో పాటు త్రాగునీటి సౌకర్యాలను పెంబి మండలం పంచాయతీ అధికారి చిక్యాల రత్నకర్ రావు బుధవారం సమీక్షించారు గ్రామాల్లో గల బోరు బావి చేతబావులను పరిశీలించి నీటిని పరీక్షించారు అక్కడ గల నర్సరీలను ఇతర సౌకర్యాలు అన్ని తెలుసుకొని ప్రజల కందించడానికి పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నారు శ్రీకాంత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజనులు చేసిన వెదురు బుట్టను అందుకున్న జిల్లా కలెక్టర్



ఖానాపూర్ (పెంబి )మే 15(తరణం బ్యూరో )పెంబి మండలంలోని కొలంగూడ, పసుపుల గ్రామ పంచాయితీలకు చెందిన గిరిజనులు చేతితో అల్లిన వెదురు బుట్టను జిల్లా కలెక్టర్ బుధవారం అందుకున్నారు నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రతినిధి నవీన్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు అందజేశారు. ఈ సందర్భంగా పెంబి మండలంలో నీతి ఆయోగ్ ఎంపిక చేసిన బ్లాక్ లలో చేపట్టిన కార్యక్రమానికి సంబంధించి పురోగతిపై కలెక్టర్ కు వివరించారు. భవిష్యత్తులో చేతి అభివృద్ధి చెందాలని కలెక్టర్ కోరారు

# ఈటీవీ విన్'లో 'మాయా పేటిక'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే



ఇంటర్నెట్ డెస్క్: మే 15 (తరణం బ్యూరో)పాయల్ రాజ్‌పుత్ సిమ్రత్ కౌర్ సునీల్ శ్రీనివాసరెడ్డి, విరాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మాయా పేటిక రమేశ్ రాపార్తి దర్శకుడు. ఓటీటీ 'ఈటీవీ విన్' (%జుుం ఔఱఅ%)లో ఈ సినిమా ఈనెల 16 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈమేరకు సంస్థ సోషల్ మీడియా వేదికగా పోస్టర్ విడుదల చేసింది. మానవ జీవితంలో భాగమైన సెల్‌ఫోన్ ఇతివృత్తంగా సాగే కథతో రూపొందిన సినిమా ఇది. గతేడాది థియేటర్లలో విడుదలైంది.ఇదీ కథ: హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ (పాయల్ రాజ్‌పుత్)కు ఓ నిర్మాత సెల్‌ఫోన్‌ను కానుకగా ఇస్తాడు. ఆ ఫోన్ వల్ల తనకు కాబోయే భర్తతో పాయల్‌కు గొడవలు తలెత్తుతాయి. ఆ సమస్యకు పరిష్కారంగా ఫోన్‌ను అసిస్టెంట్‌కు ఇస్తుందామె. ఆ అసిస్టెంట్ కొన్నాళ్లు వినియోగించిన ఫోన్ చేతులు మారుతూ పాకిస్థాన్ చేరుకుంటుంది. అసలు ఆ ఫోన్‌లో ఏముంది? దానివల్ల కార్పొరేటర్ కన్నె కామేశ్వరరావు (పృథ్వీరాజ్) జీవితంలో చోటుచేసుకున్న సంఘటనలేంటి? అలీ (విరాజ్ అశ్విన్), ఆస్రా (సిమ్రత్ కౌర్)ల ప్రేమ కథేంటి? బతుకుదెరువు కోసం వేషాలు వేసే శ్రీను (శ్రీనివాసరెడ్డి) జీవితంలో వచ్చిన మార్పేంటి? అన్నదే మిగతా కథ.

# తప్పుడు వార్తలపై మెహరీన్ అసహనం.. క్షమాపణ చెప్పాలని డిమాండ్



ఇంటర్నెట్ డెస్క్: మే 15. (తరణం బ్యూరో)తన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని నటి మెహరీన్ పిర్జాదా మండిపడ్డారు. సోషల్ మీడియా వేదికగా వారు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కోరారు.ఇటీవల ఆమె 'ఎగ్ ఫ్రీజింగ్' గురించి వివరిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. దానిపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు రాశాయి. తాజాగా ఈ విషయంపై స్పందించిన మెహరీన్.. అసహనం వ్యక్తం చేశారు.'కొన్ని మీడియా సంస్థల్లో పనిచేసే వారు వారి వృత్తిని గౌరవించాల్సిన అవసరం ఉంది. అర్థం చేసుకుని వార్తలను ప్రచురించండి. తప్పుడు సమాచారాన్ని ప్రజలకు అందించడం అనైతికమే కాదు.. చట్ట విరుద్ధం. ఇటీవల నేను పెట్టిన 'ఫ్రీజింగ్ ఎగ్స్' పోస్ట్‌పై కొందరు రకరకాల వార్తలు రాశారు. నేను ధైర్యం చేసి ఈ విషయం గురించి మాట్లాడాను. ఫ్రీజింగ్ ఎగ్స్ కోసం అమ్మాయిలు గర్భవతులు కావాల్సిన అవసరం లేదు. బాధ్యతయుతమైన సెలబ్రిటీగా కొందరికి దీని గురించి అవగాహన కల్పించడం కోసం పోస్ట్ పెట్టాను. పిల్లలు అప్పుడే వద్దని భావించే తల్లి దండ్రులకు ఎగ్ ఫ్రీజింగ్ పద్ధతి ఉపయోగపడుతుంది. దీని గురించి తెలియకుండా మీ స్వార్థం కోసం తప్పుడు కథనాలు రాశారు. నేను ప్రెగ్నెంట్ అని ప్రచారం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి వార్తలకు ఫుల్‌స్టాప్ పెట్టకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉ ంటుంది. నాపై పెట్టిన పోస్ట్‌లను తొలగించండి. బహిరంగ క్షమాపణలు చెప్పండి' అని మెహరీన్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. నెటిజన్లు ఆమెకు సపోర్ట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆ షూటింగ్‌లో రెండు భుజాలకు ఎన్నో గాయాలయ్యాయి:

## జాన్వీ కపూర్



ఇంటర్నెట్ డెస్క్: మే 15. (తరణం బ్యూరో)'మిస్టర్ అండ్ మిసెస్ మహి'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు హీరోయిన్ జాన్వీకపూర్ ఈ చిత్రం షూటింగ్ విశేషాలను తాజాగా పంచుకున్నారు.ఈ సినిమా కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు.'ఈ చిత్రం కోసం 'మిలీ' సినిమా షూటింగ్ సమయంలోనే శిక్షణ ప్రారంభించాను. పూర్తిగా నేర్చుకోవడానికి రెండేళ్లు పట్టింది. నా కోచ్‌లు నన్ను పూర్తి క్రికెటర్‌గా మార్చారు. నిజానికి వీఎఫ్ఎక్స్‌తో దర్శకుడు అనుకున్న సన్నివేశాలను చిత్రీకరించొచ్చు. కానీ, ఆయన ప్రతీ సీన్ సహజంగా ఉ ండాలని కోరుకున్నారు. అందుకే అలా చేయలేదు. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో నాకు ఎన్నో గాయాలయ్యాయి. రెండు భుజాలు పనిచెయ్యవేమో అనుకున్నా. నా ఇద్దరు కోచ్‌లు క్రికెట్ నేర్పడం కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ చిత్రం విడుదలయ్యాక నా పాత్రకు వచ్చే ప్రశంసలన్నీ వాళ్లకే దక్కుతాయి. ఎన్నోసార్లు ఈ సినిమా నుంచి వైదొలగాలని భావించా. వాళ్లు నాకు ధైర్యం చెప్పారు' అని జాన్వీ వెల్లడించారు.తప్పుడు వార్తలపై మెహరీన్ అసహనం.. క్షమాపణ చెప్పాలని డిమాండ్దర్శకుడు శరణ్‌శర్మ ఇటీవల జాన్వీ క్రికెట్ నేర్చుకుంటున్న ఫొటోలను తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. ఈ సినిమాకు ముందు జాన్వీకు క్రికెట్ గురించి ఏమీ తెలియదనీ.. ఇప్పుడు అన్నీ నేర్చుకుందని వెల్లడించారు. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' విషయానికొస్తే.. క్రికెట్ నేపథ్యంలో ఈ సినిమా రూపొందుతుంది. ఇందులో మహేంద్ర పాత్రలో రాజ్‌కుమార్, మహిమ పాత్రలో జాన్వీ కనిపించనున్నారు. అపూర్వ మెహతా, కరణ్‌జోహార్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మే31న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రస్తుతం జాన్వీ తెలుగులోనూ బిజీగా మారారు. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'దేవర'లో నటిస్తున్నారు. ఇందులో ఆమె తంగం అనే పాత్రలో పక్కా పల్లెటూరి అమ్మాయిగా కనిపించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో... రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకురానుంది. తొలి భాగాన్ని అక్టోబర్ 10న విడుదల చేయనున్నారు. దీనితో పాటు రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రంతోనూ జాన్వీ అలరించనున్నారు.

# హీరోయిన్లు ఆ విషయంలోనూ పోరాడుతున్నారు:

## సోనాక్షి సిన్హా



ఇంటర్నెట్ డెస్క్: మే 15. (తరణం బ్యూరో)తాజాగా 'హీరామండి' వెబ్ సిరీస్‌తో పలకరించారు నటి సోనాక్షి సిన్హా. అందులో నటనకు గాను ప్రశంసలు అందుకున్న ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కెరీర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇప్పుడిప్పుడే వైవిధ్యమైన పాత్రలు వస్తున్నట్లు చెప్పారు. 'కెరీర్ తొలినాళ్లలో ఎన్నో అవకాశాలు వచ్చినా గుర్తింపు రాలేదు.ఆ సమయంలో పాత్రలను ఎంచుకునే విధానాన్ని మార్చుకున్నా. కొన్ని సినిమాల్లో నా పాత్రలకు గుర్తింపు రానప్పటికీ వాటిల్లో నటించడం వృత్తి పరంగా ఎంతో ఆనందాన్నిచ్చింది. కమర్షియల్ చిత్రాలు ఎన్నోసార్లు నిరాశపరిచాయి. నాకు వచ్చిన పాత్రకు 100 శాతం న్యాయం చేయాలనే నిరంతరం శ్రమించాను. సినిమాలు ప్రేక్షకాదరణ పొందకపోయినా నా పాత్రకు మాత్రం ప్రశంసలు దక్కేవి. ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకోవాలంటే ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలి. నేను అలాంటి వాటిని ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాను. ఫలితాన్ని ఆశించకుండా పనిచేస్తూ వచ్చాను. ఇన్ని సంవత్సరాలకు నేను అనుకున్న పాత్రలు వస్తున్నాయి. ఇది నా కెరీర్‌లోనే గొప్ప సమయం. భిన్నమైన పాత్రలు వస్తున్నాయి. అందుకే వాటిని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నా' అని సోనాక్షీ ( ) చెప్పారు.అందుకే 'జనతా గ్యారేజ్'లో ఐటెం సాంగ్ చేశాను: కాజల్ అగర్వాల్ఇక రెమ్యునరేషన్ గురించి మాట్లాడుతూ.. 'నా పాత్ర స్థాయిని బట్టి నేను రెమ్యునరేషన్ తీసుకుంటాను. దర్శకనిర్మాతలు నన్ను సంప్రదించగానే ఈ విషయాన్ని స్పష్టంగా చెబుతాను. కొందరు పారితోషికం తగ్గించాలని కోరతారు. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలోనే ఎందుకు అలా అడుగుతారో అర్థం కాదు. స్త్రీలు ఎన్నోవిషయాల్లో బయట పోరాటం చేస్తున్నారు. ఇండస్ట్రీలో హీరోయిన్లు కూడా పారితోషికం విషయంలో పోరాడుతున్నారు' అని తెలిపారు.

# విమర్శలు వచ్చినా... 'యానిమల్' హిట్‌కు కారణమిదే

## : మనోజ్ బాజ్‌పాయ్



ఇంటర్నెట్ డెస్క్: మే 15 (తరణం బ్యూరో) సందీప్ వంగా దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'యానిమల్' దీనిపై ఎన్నో విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే.తాజాగా ఆ విమర్శలపై బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పాయ్ స్పందించారు. సినిమాలు చూడాలా.. లేదా అనే దానిపై ప్రేక్షకులకు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. 'చాలామంది వ్యక్తులు ఏకీభవించకపోయినా.. నేను ఈ విషయంలో స్పష్టంగా ఉన్నాను. ట్రైలర్ ఆధారంగా సినిమా నచ్చితే చూడాలి. లేదంటే వదిలేయాలి. అంతేకానీ దాన్ని విమర్శించకూడదు. ఎందుకంటే అది పూర్తిగా వ్యాపారం. మనం సినిమాకు ఇబ్బంది సృష్టిస్తే దానిపై ఆధారపడి ఉన్న ఎంతోమందిపై ఆ ప్రభావం పడుతుంది. కొన్ని సినిమాలపై విమర్శలు వచ్చినా అవి బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తాయి. 'యానిమల్' విడుదలైన తర్వాత దాన్ని ఎంతోమంది విమర్శించారు. అయినా అది భారీ స్థాయిలో వసూళ్లు చేసింది. 2023 హిట్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. విమర్శించిన కంటెంట్ అందులోఉందో, లేదో చూడడానికి ప్రేక్షకులు వెళ్లారేమో' అని చమత్కరించారు.అందుకే 'జనతా గ్యారేజ్'లో ఐటెం సాంగ్ చేశాను: కాజల్ అగర్వాల్ఇక ఇదే ఇంటర్వ్యూలో మరికొన్ని చిత్రాల గురించి మనోజ్ మాట్లాడుతూ.. 'దక్షిణాది భాషల్లో విడుదలైన ఎన్నో సినిమాలు నాకు నచ్చాయి. 'కాంతార' కాన్సెప్ట్ నన్ను ఆకర్షించింది. ఆచార వ్యవహారాలను అందులో బాగా చూపారు. 'ఆర్ఆర్ఆర్' మన స్థాయిని పెంచింది. ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న 'యానిమల్' నాకు వినోదాత్మకంగా అనిపించింది' అని చెప్పారు.

# ఇలా చేయడం సరికాదు: 'సెపరేషన్' పోస్ట్ ట్రోల్స్‌పై జీవీ ప్రకాశ్



ఇంటర్నెట్ డెస్క్: మే 15. (తరణం బ్యూరో)ఉద్దేశం ఏదైనా కొందరు సోషల్ మీడియా వేదికగా తనపై చేసిన కామెంట్స్ బాధ పెట్టాయని సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ అన్నారు.ప్రతిఒక్కరి ఎమోషన్స్‌ను అర్థం చేసుకోవాలని ట్రోల్ చేసే వారిని కోరారు. ఈమేరకు ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్) వేదికగా ప్రకటన విడుదల చేశారు. 11 ఏళ్ల వైవాహిక బంధానికి ప్రకాశ్, ఆయన భార్య సైంధవి (%ఖుఱఅఎష్ట్రుజఱ%) విడిపోతున్నట్లు ఇద్దరూ సామాజిక మాధ్యమాల్లో రెండు రోజుల క్రితం పోస్ట్‌లు పెట్టారు. బాగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ విషయమై నెట్టింట పలువురు విమర్శలు చేశారు. ఫలానా కారణంతోనే వారు విడిపోయారంటూ చర్చలు పెట్టారు. వీటిపై ప్రకాశ్ తాజాగా స్పందించారు."ఇద్దరు వ్యక్తులు ఒక్కటైనా.. విడిపోయినా వారి గురించి పూర్తిగా తెలియకుండా డిబేట్ పెట్టడం పద్ధతి కాదు. సెలబ్రిటీలు అనే కారణంతో వారి వ్యక్తిగత జీవితాలపై నెగెటివ్ కామెంట్స్ చేయడం తగదు. మేమిద్దరం విడిపోవడానికి గల కారణాన్ని కుటుంబసభ్యులు, స్నేహితులకు చెప్పాం. ఇది మేం వెంటనే తీసుకున్న నిర్ణయం కాదు. బాగా ఆలోచించి పరస్పర అంగీకారంతోనే సెపరేట్ అయ్యాం. మీ ఉ ద్దేశం ఏదైనా కావొచ్చుగానీ కామెంట్స్ చూస్తే బాధగా ఉంది. దయచేసి అందరి ఎమోషన్స్ అర్థం చేసుకోండి" అని విజ్ఞప్తి చేశారు. తనకు సపోర్ట్‌గా నిలిచిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మేనల్లుడు అయిన ప్రకాశ్.. 2013లో తన బాల్య మిత్రురాలు సైంధవిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. 2020లో వీరికి కూతురు పుట్టింది. రాజారాణి, డార్లింగ్, ఎందుకంటే ప్రేమంట, ఆకాశం నీ హద్దురా తదితర చిత్రాలకు స్వరాలు అందించిన ప్రకాశ్.. పెన్సిల్, బ్యాచిలర్, డియర్ వంటి చిత్రాల్లో హీరోగా నటించి, ప్రేక్షకులను అలరించారు.

# పాత్రికేయులకు ధన్యవాదములు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



అన్నమయ్య మే 15( తరణం బ్యూరో) 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా..అన్నమయ్య. జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీ యం. అభిషిక్త్ కిషోర్ స్వీయ పర్యవేక్షణలో... ఎన్నికలకు చేపట్టిన పటిష్ట చర్యల ద్వారా అన్నమయ్య జిల్లాలో సజావుగా సాఫీగా పోలింగ్ ప్రక్రియ విజయవంతం కావడం జరిగింది. ఇందులో ఎన్నికలకు విస్తృత కవరేజ్ అందించి జిల్లాలో పోలింగ్ ప్రక్రియలో తమ వంతు భాగస్వామ్యం వహించి విజయవంతం చేయడంలో సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా బ్యూరోలు, స్టాపర్లు, పాత్రికేయులందరికీ... జిల్లా కలెక్టర్ శ్రీ యం. అభిషిక్త్ కిషోర్ గారి తరపున మరియు సమాచార శాఖ తరపున అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# కావలి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాను

- టీడీపీ గెలుపుకు బాటలు వేసిన ప్రజలకు ధన్యవాదములు
- గెలిచిన మూడవ రోజునే తుమ్మలపెంట రోడ్డు పనులు ప్రారంభిస్తాను
- ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందిస్తాను
- ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి





కావలి మే 15 ( తరణం ప్రతినిధి)కావలి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తానని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. బుధవారం కావలి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలి అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ప్రజలు ముందుకు వచ్చారని, టిడిపిని ఆశీర్వదించారని అన్నారు. నా గెలుపుకి కారణమైన ప్రతి ఒక్కరి సహకారంతో కావలి ని అభివృద్ధి చేస్తానని అన్నారు. మండుటెండను సైతం లెక్కచేయక బారులు తీరి గంటల తరబడి క్యూ లైన్ లలో నిరీక్షించి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. పోలింగ్ రోజు ఉదయం 10 గంటల తరువాత వైసీపీ నాయకులు పోలింగ్ స్టేషన్స్ వద్ద ఉద్రిక్త వాతావరణం సృష్టించారని, పోలింగ్ కు ఉన్నత స్థాయి కుటుంబాలు వచ్చే పరిస్థితులు లేకుండా చేశారన్నారు. బీరంగుంట, అల్లూరు, ముసునూరు లలో కార్యకర్తలు, నాయకులపై దాడులు చేయడం జరిగిందన్నారు. హై క్లాస్ ఫ్యామిలీస్ వస్తాయని తెలిసి, పోలింగ్ జరగకుండా చూడాలని కుట్రలు పన్నడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నిన టీడీపీ ని ప్రజలు ఆశీర్వదించారని, కావలి కి సేవ చేసే భాగ్యం కల్పించారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన మూడవ రోజునే స్వంత డబ్బులు పెట్టుకొని అయినా, ప్రభుత్వ నిధులతోనైనా సరే తుమ్మలపెంట రోడ్డును వేయడం జరుగుతుందన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సామర్థ్యం పెంచి, అమృత్ పథకం పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికీ నీరు అందిస్తానని తెలిపారు. నన్ను నమ్మి టీడీపీ ని ఆశీర్వదించానని ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, నియోజకవర్గ పరిశీలకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మన్మధ రవిచంద్ర, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, మైనారిటీ నాయకులు ఇట్టు, రహీం, దావులూరి దేవకుమార్, గుండ్లపల్లి శివాజీ, బీజేపీ నాయకులు భరత్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు..

# కూటమి అభ్యర్థులు గెలుపు లో పూర్తి విజయం కార్యకర్తలదే..

### .. మళ్ల సురేంద్ర

(అనకాపల్లి.మే15, తరణం ప్రతినిధి)స్థానిక రింగరోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు కుటుంబాన్ని వదిలి,పార్టీయే ప్రాణంగా ఆర్థికంగా, సామాజికంగా, అన్ని విధాల పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి, 13వ తారీకునా జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాలు రామకృష్ణ కి గాజు గ్లాస్ పై, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కి కమలం గుర్తుపై ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతూ ముఖ్యంగా మాజీ శాసనసభ్యులు అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద్ సత్యనారాయణ గత 50 రోజుల నుండి అనకాపల్లి ఎమ్మెల్యే సీటు పొత్తులు లో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన కొణతాల రామకృష్ణ కి, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కి గెలుపు కోసం అనకాపల్లి నియోజకవర్గం అంతా పర్యటించి,అందర్నీ చైతన్యపరిచి,గెలుపుకు కృషి చేసిన గోవింద్ ని తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించి సత్కరించారు.ఈ సందర్భంగా పీలా గోవింద్ మాట్లాడుతూ కచ్చితంగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని, మన అనకాపల్లి పార్లమెంటులో అధిక స్థానాలు గెలుచుకుంటున్నామని మన కొణతాల రామకృష్ణ కి 30 వేలు పైగా సీఎం రమేష్ కి 80,000 పైగా మెజార్టీ వస్తుందని ఈ గెలుపు కోసం కృషి చేసిన తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఉమ్మడి పార్టీ నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ అల్లుడు బీమరశెట్టి రాంకీ,పోలవరపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్, అధిక స్థాయిలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడే జాతీయ డెంగీ దినోత్సవం

### సమాజ బాగస్వామ్యంతో డెంగీ వ్యాధి నివారిద్దాం

### . జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యన్.కొండయ్య

అన్నమయ్య మే 15( తరణం బ్యూరో)జాతీయ డెంగీ దినోత్సవం ప్రతి సంవత్సర మే 16 వతేదీన జరుపుకుంటున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి యన్ కొండయ్య, జాయింట్ డైరెక్టర్ డాక్టర్,దేవ సాగర్,జిల్లా మలేరియా అధికారి బి వేణుగోపాల్ తెలిపారు,జిల్లా కార్యాలయం లో డెంగీ పోస్టర్ ఆవిష్కరణ చేసారు జిల్లా వైద్య అధికారి డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరథిమ్ "సమాజ భాగస్వామ్యం తో డెంగీ వ్యాధి నివారిద్దాం.అనే నినాదం తో ప్రజలకు అవగాహనా కల్పిస్తూ డెంగీ వ్యాధి ఈడీస్ దోమ , టైగర్ అడదోమ ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని ప్రతి వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో డెంగీనివారణ, మరియు చికత్స గురించి పూర్తి అవగాహనా ప్రజలకు కల్పిస్తునరన్నారు . డెంగీ లక్షణాలు విపరీతమైన జ్వరం, తలనొప్పి, క%శీ%దరాల నొప్పి,కంటి నొప్పి,వికారం, వాంతులు,శరీరం పై ఎరట్టి దదర్లు,అలసట, ముక్కుల నుండీ రక్తస్రవం శ్వశ తీసుకోవడం కష్టం,రక్త కణాలు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైదున్ని సంప్రదించాళ్ళన్నారు. అన్ని ప్రాథమిక, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో యన్ యస్ 1 డెంగీ కిట్స్ ద్వారా డెంగీ నిర్ధారణ చేసుకోవచ్చు.జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్ మాట్లాడుతూ లిడెంగీ వ్యాధి నివారణ కొరకు నీరు నిలువ ఉన్న ప్రాంతం లో దోమ లార్వ, పెరగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, డెంగీ నిర్ధార్ణ అయితే వెంటనే ఆగ్రామల్లో దోమల నివారంణకు పైరేత్రియం, స్ప్రేయింగ్, ఫోగ్గింగ్, చేపడుతున్నామాన్నారు, ప్రజలకుడా ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమతరులు వాడుకోవాలి, వైద్య సిబ్బంది ప్రతి రోజు గ్రామాల్లో దోమల నివారణకు ప్రజలకు అవగాహనా కల్పిస్తున్నారు. డ్రైడే ఫ్రైడే ద్వారా ప్రతి శుక్రవారం దోమల పెరుగుకుండా ప్రజలకు అవగాహనా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు వైద్య అధికారి డాక్టర్ శైలజగారు జిల్లా ఇమ్మునైజెషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ గారు , మలేరియా సబ్ యూనిట్ అధికారులు వై. ప్రసాద్ యాదవ్, జె జయరామయ్య, సి ఎచ్ ఓ లు నారాయణ, రామకృష్ణ,కె. బలరామరాజు,సరళ,శివారెడ్డి పెంచలయ్య,ఈశ్వరయ్య జిల్లా వైద్య సిబ్బంది పాలుగోన్నారు.




# ఈనెల 16 నుండి జిల్లా వ్యాప్తంగా క్షయ టీకాల కార్యక్రమం .

### డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య

రాయచోటి మే15 తరణం ప్రతినిధి ఈనెల16వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా వయోజనులకు క్షయ టీకాల కార్యక్రమం నిర్దేశించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో వేయడం జరుగుతుంది అని డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య తెలిపారు.టి.బి.(క్షయ)ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వతేదీ నుండి 18 ఏళ్లు దాటిన ప్రత్యేక వారిని గుర్తించి వారికి మరియు మధుమేహ వ్యాధిగ్రస్తులకి, ధూమపానం చేయువారికి, టీబి మందులు వాడి తగ్గిన వారికి, టిబి వ్యాధి కుటుంబ సభ్యులకి, 60 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికి మరియు బాడి మాస్ ఇండెక్స్ 18 లోపు ఉన్నవారికి బీసీజి టీకాను ఉచితంగా వేయినున్నట్లు జిల్లావైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య మరియు జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉషశ్రీ సంయుక్తంగా తెలిపారు, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అంతట బీసీజీ వ్యాక్సిన్ వేయబడును అని తెలిపారు.ఇప్పటికే సిబ్బందికి ఈ బి.సి.జి టీకాల కార్యక్రమం గురించి శిక్షణ పూర్తి అయినదని మరియు వ్యాక్సిన్ ఇతర సామాగ్రి పి.హెచ్.సి లకు పంపడం జరిగిందని తెలిపారు.ప్రతి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లో ఆరోగ్య సిబ్బంది వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకొని ప్రతి గురువారం ప్రత్యేకంగా పెద్దలకి బీసీజీ వ్యాక్సిన్ వేయబడును, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకొని టీబీ రహిత భారత దేశంలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు.



# వైఎస్ఆర్సీపి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు:

### బొడ్డేడ శివ

(అనకాపల్లి.మే15, తరణం ప్రతినిధి)స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ తన కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని సీఎం గా వై ఎస్ జగన్ మోహనరెడ్డి గా,ఎంపీ గా బూడి ముత్యాలు నాయుడు,ఎమ్మెల్యే గా మలసాల భరత్ విజయం సాధిస్తారని.. ఇంతటి విజయంలో పాల్గొని సహకరించిన అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,యువతకు,అక్క చెల్లమ్మలకు, అన్నదమ్ములకు,అవ్వ తాతలకు,శ్రేయోభిలాషులకు అందరికీ పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ ప్రజలకు మెరుగైన సేవ చేయడానికి అందుబాటులో ఉంటారని అన్నారు.అలాగే పోలింగ్ సజావుగా సాగేలా కృషి చేసిన ప్రభుత్వ ఉద్యోగస్థులకు,సిబ్బందికి మరియు ప్రత్యేకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన పోలీస్ సిబ్బంది కి పేరు పేరున శివ కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థి సామర్థ్యం ఆధారంగా విద్యాబోధన...

## -పర్సనలైజ్డ్ అడాప్టివ్ లర్నింగ్ శిక్షణ కార్యక్రమంలో..
## -ఆర్జెడి డీఈవో ల సూచనలు






కడప మే 15 (తరణం బ్యూరో)విద్యార్థి తరగతి సామర్థ్యం ఆధారంగా విద్యార్థులకు వైయుక్తిక బేదాలు అనుగుణంగా విద్యాభ్యాసం జరగాలని పి ఎ ఎల్ (పర్సనలైజ్డ్ అడాప్టివ్ లర్నింగ్) ముఖ్య ఉద్దేశమని పాఠశాల ప్రాంతీయ సంచాలకులు జోన్ -4 వై.రాఘవ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారిని ఎం. అనురాధ సూచించారు..బుధవారం కడప నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీ నందు సమగ్ర శిక్ష ఏ పి ఓ రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కడప, అన్నమయ్య, నంద్యాల,కర్నూలు జిల్లాల లోని పి ఎ ఎల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంగ్లీషు,గణిత ఉపాధ్యాయులు కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జెడి, డిఇఒ లు మాట్లాడుతూ జాతీయస్థాయిలో నోబుల్ అవార్డు గ్రహీత రాబర్ట్ మైకేల్ క్రేమర్ ఆధ్వర్యంలో రూపకల్పన చేసిన కాన్వి జీనియస్ కంటెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా ప్రపంచంలో ని 120 దేశాలు అమలు పరుస్తున్న పి ఎ ఎల్ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ లోని 564 పాఠశాలల్లో 2019 నుండి ప్రారంభించినట్లు పేర్కొన్నారు.. పి ఎ ఎల్ కార్యక్రమం ద్వారా 6 నుండి 9 తరగతుల విద్యార్థులకు వారి వైయుక్తిక భేదాలకనుగుణంగా విద్యాభ్యాసం నిర్వహించి ప్రతి విద్యార్థి ఆ తరగతికి గల సామర్థ్యాన్ని అందే విధంగా బోధన అభ్యసనం జరగాలని సూచించారు..అనంతరం కాన్వి జీనియస్ కంటెంట్ డెవలప్మెంట్ డిప్యూటీ మేనేజర్లు సౌరబ్ గౌర్, ఉజ్వల్ (ఢిల్లీ) , అనిరుద్ (సెంటర్ సీక్వెన్స్ ఫౌండేషన్), కిషోర్ బాబు పి ఎ ఎల్ కోఆర్డినేటర్ (సి ఎస్ ఈ ) లు పి ఎ ఎల్ కార్యక్రమం యొక్క ఆవశ్యకత తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులు చేయవలసిన విధి విధానాలు కార్యక్రమాలను క్లుప్తంగా వివరించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కడప, అన్నమయ్య, నంద్యాల, కర్నూలు జిల్లాల జిల్లా నోడల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, దస్తగిరి రెడ్డి లు, జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ కూతురుపై పోస్టు..కేసు నమోదు



హైదరాబాద్ : మే 15. (తరణం బ్యూరో)కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూతురు మిరయా గాంధీని ఉద్దేశించి ట్వీట్ చేసిన వ్యక్తిపై హిమాచల్ ప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేశారు.కాంగ్రెస్ కార్యకర్త ప్రమోద్ గుప్తా ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు అనూప్ వర్మ అనే నెటిజన్ మిరయా గాంధీకి వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని, ఆమె పేరు మీద రూ.3 వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని ట్వీట్ చేశాడు. దీనిపై కాంగ్రెస్ కార్యకర్తలు మండిపడుతున్నారు. అధారాల్లేకుండా ఇలాంటి వార్తలు ప్రచారం చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు.ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని, ట్వీట్ చేసిన అనూప్ వర్మపై చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిరయా గాంధీపై ట్వీట్ చేసిన అనూప్ వర్మ ఐడీని పరిశీలించామని, ఆయన ఐఏఎఫ్ ఫ్లైట్ లెఫ్టినెంట్, డిఫెన్స్ అనలిస్టునని ట్విట్టర్ ఖాతాలో చెప్పుకున్నాడని వివరించారు. అనూప్ వర్మను గుర్తించేందుకు సైబర్ సెల్ సాయం కోరినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం పోస్ట్ చేయడం, ఇతరుల గౌరవాన్ని కించపరిచేలా పోస్టులు పెట్టడం నేరమని చెప్పారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ లో లోల్లి.. కీలక నేతలు.



హైదరాబాద్: మే 15. (తరణం బ్యూరో)బీఆర్ఎస్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ పంచాది తారస్థాయికి చేరింది. పల్లా వర్గానికి చెందిన ఏనుగుల రాకేశ్ రెడ్డికి టికెట్ ఇవ్వడాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి సహా మెజార్టీ లీడర్లు వ్యతిరేకిస్తున్నట్టు సమాచారం.ఇవాళ తెలంగాణ భవన్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నిర్వహించిన సమావేశానికి సగానిపైగా లీడర్లు హాజరు కాలేదు. 130 మంది నాయకులకు ఆహ్వానం ఉండగా కేవలం 50 నుంచి 55 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ టికెట్ ను వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, గీత కార్మికుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, గొర్రెలు %c% మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాల్ రాజ్ యాదవ్ ఆశించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్ లో జాయిన్ అయిన ఏనుగు రాకేశ్ రెడ్డికి పార్టీ నాయకత్వం కేటాయించింది.వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పరిధిలోని ముఖ్యనేతలే మీటింగ్ కు దుమ్మా కొట్టడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్ల ధర్మారెడ్డి, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వారాజు సారయ్య, తక్కెళ్లపల్లి రవీంద్ రావుతో పాటు పలువురు కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఈ మీటింగ్ కు గైర్హాజరవడం గమనార్హం. పల్లా వర్గానికి చెందిన రాకేశ్ రెడ్డికి మద్దతు ఇచ్చేది లేదని పలువురు బహిరంగంగానే చెబుతుండటం గమనార్హం. ఇవాళ్టి సమావేశానికి కేటీఆర్ ఒత్తిడి మేరకు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ హాజరయ్యారు.

# నాలుగు పోలింగ్ దశల్లో ఇండియా కూటమిదే పైచేయి:




ఢిల్లీ: మే 15. (తరణం బ్యూరో)నాలుగు దశల ఎన్నికలు ముగిసేసరికి విపక్ష ఇండియా కూటమి బాగా బలపడిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అభిప్రాయపడ్డారు. సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్తో కలిసి ఆయన లఖ్నవూలో జరిగిన విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తమ కూటమి అధికారంలోకి వస్తే ప్రతీ పేదవాడికి 10 కిలోల రేషన్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు."నాలుగు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. ఇండియా కూటమి చాలా బలపడింది. జూన్ 4వ తేదీన ప్రజలు మోడీని ఇంటికి సాగనంపేందుకు సిద్ధమయ్యారు. మా కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతోంది. హైదరాబాద్లో ఓ మహిళా అభ్యర్థి బురా లు తీయించి ఓటర్లను పరీక్షిస్తోంది. దీనిని ఎన్నికలు స్వేచ్ఛగా జరగడం అంటామా..?" అని ఖర్గే ఆవేదన వ్యక్తంచేశారు.

# జట్టుగా ఇండియా బ్లాక్

## - ఎస్పీ-కాంగ్రెస్ కూటమి ఐక్యతారాగం-
## అమేథీ.. రారుబరేలీలో విజయం కోసం కృషి




లక్నో : మే 15. (తరణం బ్యూరో)రాజకీయాల్లో అనూహ్య మార్పు కనిపిస్తోంది. యూపీలో ఎస్పీ-కాంగ్రెస్ కూటమి ఐక్యతారాగాన్ని ఆలపిస్తోంది.సీట్ల సర్దుబాట్ల తర్వాత యూపీలో అఖిలేశ్, రాహుల్ హవా నడుస్తోంది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీ-కాంగ్రెస్ కూటమి విఫలమైన విషయాన్ని రెండు పార్టీలు గుర్తించాయి. ఇపుడు కలిసి పోటీకి దిగటంతో..ఆ రెండు పార్టీల్లోనూ విజయం సాధించగలమన్న ధీమా కనిపిస్తోంది. అమేథీ, రారుబరేలీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా ఇరు పార్టీల కార్యకర్తలు మైదానంలో ఒక జట్టుగా పని చేస్తున్నట్టు సంకేతాలిస్తున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా అమేథీ , రారుబరేలీలలో బ్యాక్-టు-బ్యాక్ కార్నర్ సమావేశాలు, ర్యాలీలతో దూసుకెళ్తున్నారు. ఆమె బహిరంగ కార్యక్ర మాలలో సమాజ్వాదీ పార్టీకి చెందిన రెడ్ క్యాప్ క్యాడర్లో జోష్ కనిపిస్తోంది. 2017 పొత్తుల హడావుడి అట్టడుగు స్థాయికి చేరుకోలేక పోయిందని, పొత్తు కాగితాలపైనే మిగిలిపోయిందని పలువురు నేతలు ఆరోపిస్తున్నారు. కానీ ఈసారి మాత్రం అందుకు భిన్నంగా ఉందని ఇక్కడి ఎస్పీ, కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు.మా అధినేత అఖిలేశ్ యాదవ్ పొత్తును ప్రకటించిన వెంటనే కాంగ్రెస్కు ఇచ్చిన 17 స్థానాల్లోని ఆఫీస్ బేరర్లు, ముఖ్య నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి.. 'మీ పార్టీలా ఎన్నికల్లో పోరాడండి' అని చెప్పారని బరేలీ జిల్లా చీఫ్ వీరేంద్ర యాదవ్ తెలిపారు. ఎస్పీ కార్యకర్తలందరూ ఆయన ఆదేశాలను పాటిస్తున్నారు అని వివరించారు. గతంలో అమేథీ, రారుబరేలీలలో జరిగిన లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకూలంగా మౌఖిక అవగాహన కుదిరిందని, అయితే ఈసారి 'ప్రకటిత కూటమి'తో భారత్ బ్లాక్ అభ్యర్థులను నిలబెట్టేందుకు కార్యకర్తలు మరింత ఉత్సాహంగా, కట్టుబడి ఉన్నారని వీరేంద్ర యాదవ్ పేర్కొన్నారు. రారుబరేలీలో రాహుల్ గాంధీ, అమేథీలో కిషోరీ లాల్ శర్మను విజయం వైపు నడిపించటానికి సర్వశక్తులు ఒడ్డినట్టు చెప్పారు. బీజేపీ పట్ల ప్రజలు విసిగిపోయారని, రారుబరేలీలో రాహుల్ గాంధీ రికార్డు మెజార్టీతో గెలుస్తారని, అమేథీలో శర్మ మంచి మెజార్టీతో గెలుస్తారని ఎస్పీ, కాంగ్రెస్ కార్యకర్తలు నమ్మకంగా ఉన్నారని ఎస్పీ జిల్లా అధ్యక్షుడు అన్నారు. ఇక్కడి ఎస్పీ కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు, హామీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని తెలిపారు. రెండు నియోజకవర్గాల్లో మీడియా ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు అన్షు అవస్తీ మాట్లాడుతూ రారుబరేలీ, అమేథీలలో ఎస్పీ కార్యకర్తలు గాంధీ కుటుంబంతో సన్నిహితంగా, కుటుంబ పరంగా, చాలా భావోద్వేగ అనుబంధాన్ని కలిగి ఉన్నందున వారికి ఉత్సాహంగా మద్దతు ఇవ్వడం వెనుక కారణం స్పష్టంగా ఉందని అన్నారు.రారుబరేలీలో ఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామ్ నరేష్ యాదవ్ మాట్లాడుతూ ఎస్పీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తల మాదిరిగానే ఉత్సాహంగా ఉన్నారని, రారుబరేలీ, అమేథీలలో భారత కూటమి అభ్యర్థులు భారీ విజయం సాధించేలా కృషి చేస్తున్నారని అన్నారు. రారుబరేలీ నియోజకవర్గం ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ లను కలిగి ఉంది. బచ్రావాన్ హర్చంద్పూర్, రారు బరేలీ, ఉంచాహర్ , సరేని. అమేథీ పార్లమెంటరీ నియోజకవర్గం తిలోయి, సలోన్, జగదీష్పూర్, గౌరీగంజ్ , అమేథీ అసెంబ్లీ సెగ్మెంట్లను కలిగి ఉంది. 10 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరుగురికి ఎస్పీ ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో ఇద్దరు బీజేపీకి మద్దతు పలికారు. సాంప్రదాయకంగా ఎస్పీ ఎప్పుడూ పార్లమెంటరీ ఎన్నికలలో కాంగ్రెస్కు నిశ్శబ్దంగా మద్దతునిస్తుంది, గాంధీ కుటుంబానికి అండగా నిలుస్తోందని ఎస్పీ శ్రేణులు అంటున్నాయి. అయితే ఈసారి రెండు పార్టీల మధ్య ప్రకటిత పొత్తు ఉండడంతో రెండు పార్టీల కార్యకర్తల మధ్య సమన్వయం కనిపిస్తోంది.ఏదైనా ర్యాలీ లేదా కార్నర్ మీటింగ్లో రెండు పార్టీల కార్యకర్తలు మమేకమవుతున్నారు. గౌరీగంజ్ లోని కాంగ్రెస్ కార్యాలయం ప్రధాన గేటుపై రెండు పార్టీల జెండాలు ఉన్నాయి. ఆ కార్యాలయంలో ఎక్కడ చూసినా రెండు పార్టీల జెండాలే దర్శనమిస్తున్నాయి. ప్రియాంక గాంధీ లేదా కిషోరి లాల్ శర్మ లేదా ఇతర కాంగ్రెస్ నాయకులు ప్రసంగించే ఏదైనా కాంగ్రెస్ బహిరంగ సభకు గణనీయమైన సంఖ్యలో ఎస్పీ కార్య కర్తలు హాజరవుతారు. ఇది కేవలం పార్టీ ఆఫీస్ బేరర్లు, కార్యకర్తలకే పరిమితం కాలేదని తెలుస్తోంది. మద్దతు దారులు కూడా పొత్తుపై ఉత్సాహంగా ఉన్నారు. అమేథీలోని షాఫర్ గ్రామానికి చెందిన కమలేష్ యాదవ్ మాట్లాడుతూ తాను అఖిలేశ్ యాదవ్కు గట్టి మద్దతుదా రునని, కాంగ్రెస్తో పొత్తు పెట్టుకున్నందున తన ఓటు, మద్దతు కాంగ్రెస్కేనని అన్నారు. యాద వులందరూ ఈసారి ఏకమయ్యారు. పోయినసారి కొందరు బీజేపీకి ఓటేసి ఉండవచ్చు కానీ ఈసారి అఖిలేశ్ జీ మమ్మల్ని ఓటు వేయమని కోరిన చోటే ఓటు వేస్తామని ఆయన చెప్పారు. మద్దతు దారులు కూడా పొత్తుపై ఉత్సాహంగా ఉన్నారు. ఈ రెండు పార్లమెంట్ స్థానాల్లో బ్రాహ్మణ, యాదవుల జనాభా గణనీయంగా ఉంది. రారుబరేలీలో బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్పై రాహుల్ గాంధీ పోటీ చేస్తుండగా, గాంధీ కుటుంబ సన్నిహితుడు లాల్ శర్మ అమేథీలో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీపై పోటీ చేస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాలకు మే 20న ఐదో దశ పోలింగ్ జరగనుంది.

# మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



ఢిల్లీ: మే 15. (తరణం బ్యూరో)మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు మే 30వ తేదీ వరకు పొడిగించింది.ప్రస్తుతం ఆయన తీహార్ జైల్లో ఉన్నారు. నేటితో కస్టడీ ముగియడంతో మరో పదిహేను రోజులు పొడిగించింది. సిసోడియాను ఈడీ అధికారులు వర్చువల్గా కోర్టులో హాజరుపరిచారు. నిందితుల్లో ఒకరైన అరుణ్ పిళ్లై చేసిన అప్పీల్ ఆధారంగా%ొ% ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా సిసోడియాపై ఉన్న అభియోగాలపై వాదనలను కోర్టు వాయిదా వేసింది. మద్యం పాలసీ కేసులో గత ఏడాది మార్చి 9న ఈడీ మనీశ్ సిసోడియాను అరెస్ట్ చేసింది. నాటి నుంచి తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.